ప్రజాశక్తి
గురువారం 26 జూన్ 2025 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా

వార్త మెయిన్‌లో

విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న కె.ఉమామహేశ్వరరావు

ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం ఉధృతం

- ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నేత ఉమామహేశ్వరరావు హెచ్చరిక
- స్వచ్ఛాంధ్రకు ద్రోహంచేసినట్లే :వి శ్రీనివాసరావు
- మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె ప్రారంభం

నిర్భయంగా ముందుకు సాగాలి

- కెయు స్నాతకోత్సవంలో గవర్నర్, కులపతి అబ్దుల్ నజీర్
- విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం

స్నాతకోత్సవంలో మాట్లాడుతున్న గవర్నర్, కులపతి ఎస్.అబ్దుల్ నజీర్

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : విద్యార్థులు నిర్భయంగా ముందుకు సాగాలని రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి ఎస్.అబ్దుల్ నజీర్ విద్యార్థులకు ఉద్బోధించారు. మచిలీపట్నం మండలం రుద్రవరం గ్రామంలోని కృష్ణా విశ్వవిద్యాలయం అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంలో బుధవారం కెయు 6, 7, 8 స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నజీర్ ముఖ్య అతిథిగా పాల్గొని బంగారు పతకాలు సాధించిన 21 మంది విద్యార్థులకు, 62 మంది పీహెచ్‌డీ, ఇద్దరు ఎంఫిల్ స్కాలర్లు, 300 మంది పీజీ విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. అలాగే 6వ స్నాతకోత్సవానికి ఎన్ఎస్ఎల్ గ్రూప్ చైర్మన్ మండవ ప్రభాకర్ రావు, 7వ స్నాతకోత్సవానికి ట్రాన్స్‌లేషన్ మెడిసిన్ విభాగం, అలబామా విశ్వవిద్యాలయం, అమెరికా ప్రొఫెసర్ ఎమ్ఎన్‌వీ రవి కుమార్, 8వ స్నాతకోత్సవానికి గ్రీన్కో సంస్థ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వాహక అధికారి అనిల్ కుమార్ చలమలశెట్టిలకు గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేశారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి కే.రాంజీ స్నాతకోత్సవ ప్రొసీడింగ్స్‌ను ప్రారంభించారు. స్నాతకోత్సవంలో గవర్నరు నజీర్ మాట్లాడుతూ ఎక్కడ మనస్సు నిర్భయంగా ఉంటుందో, ఎక్కడ మానవుడు సగర్వంగా తలెత్తుకుని తిరుగుతాడో, ఎక్కడ విజ్ఞానం స్వేచ్ఛగా మనగలుగుతుందో, ఎక్కడ ప్రపంచం ముక్కముక్కలై ఇరుకైన గోడల మధ్య మగ్గిపోదో, ఎక్కడ మాటలు అగాధమైన సత్యం నుంచి బాసిల్లుతాయో... వంటి మాటలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఎల్లప్పుడు నిర్భయంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నిరంతరం కలలుకని, ఆ కలల సాధనకు అవిరామ కషి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఎఫ్, 12బి, నాక్ బిం అక్రిడిటేషన్ సాధించినందుకు విశ్వవిద్యాలయ పరిపాలనా సిబ్బందిని అభినందించారు. భవిష్యత్తులో పరిపూర్ణమైన క్యాంపస్ నిర్మాణానికి ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో యూజీ, పీజీ డిగ్రీ ప్రోగ్రామ్‌ల కోసం పాఠ్య ప్రణాళికను పునఃరూపకల్పన చేసిందన్నారు. రాష్ట్ర మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ గౌరవ అతిథిగా మాట్లాడుతూ జ్ఞానంతో గొప్ప పనులు చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అన్యాయాన్ని ప్రశ్నించాలని, దీనులకు సహాయం చేయడం, సమగ్రతను కాపాడడం వంటి విలువలను నిలబెట్టుకోవడానికి ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. ముందుగా గవర్నర్ (మిగతా 2లో)

త్వరలో అవిశ్వాస తీర్మానం పెడతాం

టిడిపి ఫ్లోర్‌లీడర్ నెలిబండ్ల బాలస్వామి

ప్రజాశక్తి - విజయవాడ : నగరాభివద్ధిని అడ్డుకోవాలనే దుర్దుద్దేశ్యంతో, సంఖ్య బలం వుందన్న అహంకారంతో మంగళవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్‌లో వైసిపి పాలక పక్షం వ్యవహరించిందని, టేబుల్ ఎజెండా (88కె) ద్వారా ప్రవేశ పెట్టిన ప్రజాభివృద్ధి, నగరాభివృద్ధి తీర్మానాలను దురుద్దేశ్యంతో తిరస్కరించిందని టిడిపి ఫ్లోర్‌లీడర్ నెలిబండ్ల బాలస్వామి విమర్శించారు. టిడిపి, ఎన్డీయే కూటమి కార్పొరేటర్లు బుధవారం ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ వైసిపి పాలకపక్షం ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే 91 కె కింద ఎన్డీయే కూటమి కార్పొరేటర్లు త్వరలోనే అవిశ్వాస తీర్మానం పెడతామని హెచ్చరించారు. వైసిపి కార్పొరేటర్లు తమకు టచ్‌లో ఉన్నారని నెలిబండ్ల హెచ్చరించారు. అమరావతి అభివద్ధితోపాటు విజయవాడ నగరాభివద్ధికి టేబుల్ ఎజెండా ద్వారా ప్రవేశపెట్టిన తీర్మానాలను వైసిపి పాలకపక్షం తిరస్కరించిందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు చెన్నుపాటి ఉషారాణి, కంచి దుర్గ, వల్లభనేని రాజేశ్వరి, ఎం.రత్నకుమారి, మహదేవా అప్పాజీ, చన్నగిరి రామ్మోహన్, ఉమ్మడిశెట్టి బహుదూర్, ఎ.జయలక్ష్మీ పాల్గొన్నారు.

ప్రాధాన్యతా క్రమంలో హామీలు అమలు

మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా), మచిలీపట్నం అర్బన్ : ఇచ్చిన హామీలన్నీ ఏడాదిలో అమలు చేయలేమని, ప్రాధాన్యతా క్రమంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. మచిలీపట్నంలో బుధవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ముందుగా ఆయనకు పలువురు మంత్రులు, జిల్లా అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ సుపరిపాలన అందిస్తా మన్నారు. తల్లికి వందనం పథకం అమలు చేసి హామీని నిలబెట్టుకున్నామని చెప్పారు. జూలై 5న తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయు లతో సమావేశాలు ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తు ఎలా ఉండానే విషయమై చర్చిస్తామని చెప్పారు.

కూల్చి వేసిన ఇంటికి బదులు ఇల్లు ఇవ్వండయ్యా !

"పథకాల సంగతి దేవుడెరుగు... మున్సిపాలిటీ వారు మా ఇళ్లు కూల్చి వేశారు, మాకు ఇళ్లు ఇవ్వండి అయ్యా బాబు" అంటూ మహిళలు నినాదాలు చేసిన సంఘటన బుధవారం మచిలీపట్నం మూడు స్తంభాల సెంటర్లో చోటుచేసుకుంది. మంత్రి నారా లోకేష్ మచిలీపట్నం పర్యటన సందర్భంగా మున్సిపాలిటీ ఆక్రమణల తొలగింపు వల్ల ఇళ్లు కోల్పోయిన బాధితులు అక్కడకి చేరుకున్నారు. మంత్రి లోకేష్ మూడు స్తంభాల సెంటర్లో తల్లికి వందనం లబ్ధిదారులనుద్దేశించి మాట్లాడుతున్న సమయంలో అక్కడికి వచ్చిన కొంతమంది మహిళలు తమకు ఇళ్లు ఇవ్వాలని నినాదాలు చేశారు. ఇటీవల నగరంలోని మూడో డివిజన్లో ఓ నిరుపేద మహిళ ఇల్లు కూల్చివేయడంతో ఆమె మంత్రి లోకేష్ వస్తున్నారని తెలుసుకొని మూడు స్తంభాల సెంటర్‌కు చేరుకుంది. ఆమెతోపాటు మరి కొంతమంది మహిళలు లోకేష్ మాట్లాడుతుండగా మున్సిపల్ అధికారులు అక్రమం (మిగతా 2లో)

మాట్లాడుతున్న మంత్రి లోకేష్

స్వాధీనం చేసుకున్న గంజాయి వివరాలు వెల్లడిస్తున్న సిపి రాజశేఖరబాబు

రూ.15 లక్షల గంజాయి స్వాధీనం

ఇద్దరు నిందితులు అరెస్టు

ప్రజాశక్తి - విజయవాడ : నగర పరిధిలో రూ.15 లక్షల విలువైన 200 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్టు ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి గంజాయి తరలింపునకు ఉపయోగించిన షిఫ్ట్ డిజైర్ కార్, గూడ్స్ మినీ వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నగర పోలీసు కమిషనర్ కార్యాలయంలో బుధవారం సిపి రాజశేఖరబాబు మీడియాతో మాట్లాడారు. సిపి వెల్లడించిన వివరాల ప్రకారం...ఈగల్ బృందాలు, లా అండ్ ఆర్డర్ పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు కష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోని గీతానగర్ కట్ట ప్రాంతంలో ఎస్ఐ భానుప్రసాద్ తన సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో సిఫ్ట్ డిజైర్ కారులో గంజాయి కలిగిన (మిగతా 2లో)

శ్రద్ధాంజలి

మంచికి మారుపేరుగా నిలిచి, కుటుంబ అభ్యున్నతికి కృషి చేయటమే కాక, సహాయం కోరి వచ్చిన ప్రతి ఒకరికి సహాయ సహకారాలు అందించి, మంచి వ్యక్తిగా అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన మీరు లేనిలోటు మాకు తీర్చలేనిది. మీ అకాల మరణానికి చింతిస్తూ, మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ తాతినేని సూర్యనారాయణ (దత్తుడు) గారు
(విజయ మిల్క్ డెయిరీ విశ్రాంత ఉద్యోగి)
స్వగ్రామము: కపిలేశ్వరపురం, పమిడిముక్కల మండలం, మరణం: 14-06-2025

భార్య : తాతినేని వెంకటలక్ష్మి

కుమారులు- కోడళ్ళు : తాతినేని సాయిదత్ - స్వరూప
తాతినేని కృష్ణ - రమ్యకిరణ్మయి

మనవళ్ళు: షణ్ముఖ వెంకట సాయి, గీతాన్ష్
మనుమరాళ్ళు: నిధిష, గోమిని మరియు కుటుంబ సభ్యులు

పెద్దకర్మ: ది.26-06-2025, గురువారం పమిడిముక్కల మండలం, కపిలేశ్వరంలోని మా స్వగృహము నందు జరుగును

ఎంపి శివనాథ్‌తో బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ భేటీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)తో బుధవారం ఆంధ్రప్రదేశ్ బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్‌గా వ్యవహరిస్తున్న బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ బుధవారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కి విచ్చేసిన గారెత్ విన్ ఓవెన్ ను ఎంపీ కేశినేని శివనాథ్ శాలువతో సత్కరించి కొండపల్లి బొమ్మను బహుకరించారు. ఈ సందర్భంగా కొండపల్లి బొమ్మల ప్రత్యేకతను గారెత్ విన్ ఓవెన్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ రాజకీయ ఆర్థిక అంశాల సలహాదారు నళిని రఘురామన్, అకాడమిక్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ సిఈవో అన్నే సుధీర్, డైరెక్టర్ అన్నే లక్ష్మీ తులసీ పాల్గొన్నారు.

సమ్మెకు పెన్షనర్ల మద్దతు

ప్రజాశక్తి - విజయవాడ : జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెకు దేశవ్యాప్తంగా పెన్షనర్ సంఘాలు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాయని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్‌ఎ శాస్త్రి, కే సత్తిరాజు తెలియజేశారు. రాష్ట్ర కమిటీ సమావేశం జరిగిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్‌ఏశాస్త్రి మాట్లాడుతూ సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ తీర్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల కొనుగోలు గ్రాంటు మురగబెట్టొద్దు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రాజారామమోహన్రాయ్ లైబ్రరీ ఫౌండేషన్, కలకత్తా వారు ఏటేటా రాష్ట్రాలలోని పౌరగ్రంథాలయ సంస్థలకు పుస్తకాలు కొనేందుకు ఇచ్చే మాచింగ్ గ్రాంటును మురగబెట్టొద్దని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ కమిటీ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే గ్రాంటుకు సరిసమానంగా ఆర్ఆర్ఎల్ఎఫ్ స్కీం కింద పుస్తకాల కొనుగోలుకు నిధులు ఇస్తుందని తెలిపింది. గత పదేళ్లలో ఈ అవకాశాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ వినియోగించుకోలేదని పేర్కొంది. ఆ గ్రాంటును పొందాలంటే బడ్జెట్ ప్రతిపాదనలతోపాటు గ్రంథాలయ పరిషత్ సభ్యుల కమిటీ పేర్లు పంపాల్సి ఉంటుందని, లేకపోతే నిధులు మంజూరు కావని పేర్కొంది. అందువల్ల ప్రభుత్వం గ్రంథాలయ సభ్యుల కమిటీని తక్షణం భర్తీచేసి, ఈ నెలాఖరులోగా ప్రతిపాదనలు పంపాలని గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్‌ను కోరింది.

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ర్యాలీ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : వన్ టౌన్‌లో నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా ఈగల్ టీం, కాకరపర్తి భావ నారాయణ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సౌజన్యంతో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని మాదక ద్రవ్యాల వినియోగంపై వ్యతిరేక ప్రచారంలో భాగంగా ఈ కారక్రమం చేపట్టారు. కళాశాల నుండి నెహ్రూ బొమ్మ సర్కిల్ వరకు ర్యాలీ జరిగింది. అనంతరం మానవహారాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ టు టౌన్ సిఐ కొండలరావు, ఎన్టీఆర్ జిల్లా ఈగల్ టీం సిఐ టి ధనుంజయ్ నాయుడు, నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు, కళాశాల ప్రిన్సిపాల్ జి కృష్ణ వేణి.. నవజీవన్ బాల భవన్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ మర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

27న ఇస్కాన్ రథయాత్ర

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈనెల 27న విజయవాడ భవానీపురంలో జరిగే పూరి జగన్నాథుని రథయాత్ర ఊరేగింపులో సిఎం చంద్రబాబు పాల్గొననున్నారు. పర్యటన ఏర్పాట్లను బుధవారం ఎంఎల్ఏ సుజనా కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పరిశీలించారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, తిరువూరు వారి కోర్టులో
E.P.No.122/2024 in O.S.No. 80/2013

Between:
కిన్నెర ఆరోగ్యం .... DHR/వాది
అండ్
ఆనంద విజయలక్ష్మి, W/o. వెంకట నారాయణ, హిందువు, వయస్సు 45 సం.లు, వ్యవసాయం, నివాసం. మునగలపాటివారిగూడెం విస్సన్నపేట మండలం, ఎన్టీఆర్ జిల్లా ... JDR/ ప్రతివాది

పై నెంబరు EP లో DHR/వాది మీపై EP షెడ్యూలు దాఖలా ఆస్తిని రిజిస్టరు చేయించుకొనుటకు సదరు EP ని దాఖలుచేసియున్నది. సదరు EP లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల మీరు మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, తిరువూరు వారి కోర్టులో మీరు ది.16-07-2025వ తేదీన ఉదయం 10-30 గంటలకు స్వయంగా గానీ, మీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో మీ పరోక్షమునందు దావాను తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

తిరువూరు
ది.24-06-2025

చింతల వెంకట రెడ్డి,
న్యాయవాది.
తిరువూరు, ఎన్టీఆర్ జిల్లా
సెల్ :9440764148

మొదటిపేజీ తరువాయి

ఫుడ్ కోర్టును ప్రారంభిస్తున్న గవర్నర్ నజీర్, చిత్రంలో మంత్రులు లోకేష్, సుభాష్, కొల్లు రవీంద్ర

నిర్భయంగా ముందుకు సాగాలి

నజీర్‌కు విశ్వవిద్యాలయంలో ఘనంగా స్వాగతం లభించింది. పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం విశ్వవిద్యాలయం ఫుడ్ కోర్ట్ ప్రాంగణంలో రూ.3.20 కోట్లతో నిర్మించిన ఫుడ్ కోర్ట్‌ను మంత్రులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వైయస్సార్ పరిపాలన భవనంలోని ఉపకులపతి ఛాంబర్‌లో కార్యనిర్వాహక మండలి సభ్యులతో సమావేశం నిర్వహించారు. తదనంతరం కార్యనిర్వాహక మండలి సభ్యులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. అక్కడి నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అకాడమిక్ బ్లాకు చేరుకుని పోలీసు బ్యాండ్ మేళంతో స్నాతకోత్సవం జరిగే అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంకు చేరుకున్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, మంత్రి కొల్లు రవీంద్ర, మచిలీపట్నం ఎంపి వల్లభనేని బాలశౌరి, ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, గవర్నర్ కార్యదర్శి హరిజవహర్లాల్, సంయుక్త కార్యదర్శి సూర్య ప్రకాష్, కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ ఆర్ గంగాధర్రావు, జెసి గీతాంజలి శర్మ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్ ఉషా, ఎంఎల్ఎలు కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్ బండి రామకృష్ణ, మాజీ ఎంఎల్ఎ బూరగడ్డ వేదవ్యాస్, యువ నాయకులు మండలి వెంకట్రావు, అదనపు ఎస్పీలు వివి నాయుడు సత్యనారాయణ, మంత్రి లోకేష్ ఓఎస్‌డి రమణ, ఆర్‌డిఓ కే స్వాతి పాల్గొన్నారు.

ప్రాధాన్యతా క్రమంలో హామీలు అమలు

కూల్చివేసిన ఇళ్లకు ప్రత్యామ్నాయం చూపాలని కోరారు. అక్కడ ఆ మహిళల మాటలు వీడియోలో వినిపించగా, ఆ వీడియోలు వైరల్ అయ్యాయి. లోకేష్ పర్యటనలో జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, మచిలీపట్నం ఎంపి వల్లభనేని బాలశౌరి, పెనమలూరు, పెడన, గుడివాడ, పామర్రు ఎంఎల్ఎలు బోడే ప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్, వెనిగండ్ల రాము, వర్ల కుమార రాజా, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, జెసి గీతాంజలి శర్మ, మాజీ ఉపసభాపతి బూరగడ్డ వేదవ్యాస్, డిఇఓ పివిజె రామారావు, మెప్మా పీడీ సాయిబాబా, ఆర్డిఓ మచిలీపట్నం ఆర్డిఓ కే స్వాతి, మున్సిపల్ కమిషనర్ కే.బాపిరాజు పాల్గొన్నారు.

రూ.15 లక్షల గంజాయి స్వాధీనం

బ్యాగులను గుర్తించారు. దీంతో వాహనం డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో అదేదారిలో వస్తున్న టాటా గూడ్స్ డ్రైవరు పోలీసుల తనిఖీలను గమనించి వాహనం ఆపి దిగి పారిపోవడానికి ప్రయత్నించాడు. అతడిని కూడా అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వద్ద నుండి సుమారు రూ.15 లక్షల విలువైన 200 కిలోల గంజాయిని, రెండు వాహనాలను స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేశారు. అరెస్టయిన నిందితుల్లో విశాఖపట్నం జిల్లా తగరపు వలస, భీమునిపట్నం ప్రాంతానికి చెందిన అండి నాగరాజు, తమిళనాడు రాష్ట్రం ఉత్తమ పలయాన్ కక్కి సింగయన్ పట్టి గ్రామానికి చెందిన అనబలగన్ సిన్రసు ఉన్నారు. విశాఖ ఏజెన్సీ నుండి తమిళనాడు రాష్ట్రం మధురైకి తరలిస్తుండగా, పట్టుకున్నారు. నిందితులిద్దరూ గతంలో రెండుసార్లు గంజాయి కేసుల్లోనే అరెస్టయి జైలుకు కూడా వెళ్లి వచ్చారు. మీడియా సమావేశంలో సౌత్ ఎసిపి డి.పావన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నలుగురు గంజాయి విక్రేతల అరెస్టు

ప్రజాశక్తి -గంపలగూడెం: గంజాయి విక్రయిస్తున్న నలుగురిని అరెస్టు చేసినట్లు తిరువూరు సిఐ కె.గిరిబాబు తెలిపారు. సిఐ గిరిబాబు బుధవారం మీడియాతో మట్లాడుతూ గంపలగూడెం ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తన సిబ్బందితో బుధవారం వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితులను పట్టుకున్నట్లు చెప్పారు. తోటమూల గ్రామ సమీపంలోని ఎస్సార్ బంకు వద్ద వీరిని అరెస్టు చేసి రెండు కిలోల గంజాయి, రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. భద్రాద్రి కొత్తగూడెం (తెలంగాణ)కు చెందిన గుగులోతు నరేష్ ఒరిస్సా సీలేరు తదితర ప్రాంతాల నుండి బల్క్‌గా గంజాయి తెచ్చి వినగడప గ్రామానికి చెందిన గడ్డం రవి కిషోర్, తోటమూలకు చెందిన దేవబత్తిన ప్రీతం కుమార్, వేమిరెడ్డి దుర్గా ప్రసాద్ రెడ్డిలకు విక్రయిస్తున్నట్లు సిఐ వివరించారు. నరేష్ అనే వ్యక్తి ద్వారా కొనుగోలు, అమ్మకాలు చేస్తుంటారని తెలిపారు. ఇంకా కేసు విచారణలో ఉందన్నారు. మీడియా సమావేశంలో ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

మీడియా సమావేశంలో సిఐ, ఎస్ఐ

దస్తావేజు పోయింది

ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు మండలం, జి.కొత్తూ రు శివారు చిక్కుళ్ళగూడెం గ్రామ కాపురస్తుడను అయిన సురగం వెంకటేశ్వరరావు సన్నాఫ్ శ్రీని వాసరావు అను నేను మా తాతగారు అయిన సురగం హనుమంతరావు గారు లోగడ పగడాల వెంకటేశ్వరరావు గారి వల్ల ది. 21.03.1997వ తేదీన వ్రాయించుకోబడి తిరువూరు స.రి.ఆలో 1వపుస్తకము ద.నెం.320/1997 రు గా రిజిష్టీ కాబడిన విక్రయదస్తా వేజురీత్యా ఆర్.యస్.నెం. 613/2 దాఖలా య. 1.38 సెంట్లు సంక్రమించి యున్నది. సదరు సురగం హనుమంతరావు గారు నాకు వరుసకు తాత గారు అయియున్నా రు. ఇట్లుండగా సదరు ఒరిజినల్ దస్తావేజును నేను ఫోటోస్టాట్ తీయించే నిమిత్తము ది.20.06.2025వ తేదీన ఫోటోస్టాట్ తీయించే నిమిత్తము తీసుకుని వెళుచుండగా మార్గమధ్యలో ఎచ్చటనో పోయినది. ఎంత వెతకినను సదరు దస్తావేజు కనిపించలేదు. కావున ఎవరి కైనా దస్తావేజు దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్ కు సమాచారం ఇవ్వగలరు.

సురగం వెంకటేశ్వరరావు,
సెల్. 9985414546

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర** బ్రాంచి వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ఆదూరి సుసి** భర్త: ఆదూరి జేమ్స్, వయస్సు:47 సం॥, నివాసం: ఇ.నె.2-90ఎ, గౌరవరం గ్రామం, జగ్గయ్యపేట మండలం, యన్.టి.ఆర్. జిల్లా వారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు.తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్థి: యన్.టి.ఆర్ జిల్లా, నందిగామ సబ్ రి జిస్ట్రార్ వారి యిలాకా జగ్గయ్యపేట మండలం, గౌరవరం గ్రామపంచాయితీ ఏరియాలోని గౌరవరం గ్రామ తాలూకు ఆర్.యస్.నెం. 257/1సి, రు దాఖలు మాకు హక్కు గల య. 0.04శెంట్లు 500 గజములు చ॥, **డాక్యుమెంట్ నెం. 2053/2023,** లింకులు లేక 217.8 చ॥గ॥ లు స్థలమున్నూ, ఇందలి డోర్ నెం.2-187రు గా గల ఆర్‌సిసి గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ బిల్డింగ్ కు హద్దులు :**తూర్పు**: పంచాయితీ రోడ్డు, **దక్షిణము**: పెయిత్ విజన్ మినిస్ట్రీస్ చర్చి ఆస్థి, **పడమర** : బజారు, **ఉత్తరం** : పఠాన్ సుభాని గారి ఆస్థి.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం, సెల్ :9848022542

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street,
Daba Gardens, Visakhapatnam – 530020.

Government Of India

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/141/2024 **15.04.2025**
Union Bank of India, Enikepadu Branch, Vijayawada, Krishna District
Versus
Sri. Pudiya Konda Mohana Rao & another

To
(CD-1) Sri. Pudiya Konda Mohana Rao, S/o Sri. Satyanarayana, D.No. 5-52, Uppaluri Ramakotaiah Gaari Street, Kanuru, Vijayawada, Krishna District.
(CD-2) Smt. Pudiya Sai Leea Kumari, W/o Sri. Pudiya Konda Mohana Rao, D.No. 5-52, Uppaluri Ramakotaiah Gaari Street, Kanuru, Vijayawada, Krishna District

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/946/2020** an amount of **Rs. 32,13,515.06 Ps** (Rupees thirty two lakhs thirteen thousand five hundred fifteen and six paisa only) along with the pendentallite and future interest **@ 8.30%** p.a compounded with monthly rests from **11.12.2020** till realization / date of payment and the costs become due against you (Jointly and severally/Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. In addition to the sum aforesaid, you will be liable to pay:
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the certificate/ execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice, warrant and other processes that may be taken place for recovering the certificate amount due.
5. Attention is invited to Rule 16 of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:
16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16 (2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.
(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 15th April 2025)

(Avasarala Anil) - Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

IN THE COURT OF HON□BLE CIVIL JUDGE (SENIOR DIVISION) KRISHNA AT MACHILIPATNAM
E.P. No. 5/2022 in O.S. No. 20/2020

Between:
Canara Bank, Machilipatnam Branch,
Rep. by its Branch Manager . ... D.Hr
And
Putti Dhanalakshmi .... J.Dr
To,
Putti Dhana Lakshmi,
W/o. Putti Satyanarayana, R/o. D.No. 31/65, Bandar kota, **MACHILIPATNAM**.

పై నెంబరు E.P. No. 5/2022 in O.S. No. 20/2020 లో J.Dr. అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది. 3-7-2025నకు వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ పై కోర్టువారి యెదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనిచో మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 3-7-2025

మచిలీపట్నం.
ది.23-6-2025

వి.వై.బి.సుబ్రహ్మణ్యేశ్వరరావు
D.Hr తరపున అడ్వకేటు
మచిలీపట్నం.

మహారాజశ్రీ పిడుగురాళ్ల సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గారి కోర్టులో
O.S. NO.149/2009.

Between
అన్నారపు రామకోటమ్మ .... వాది
Vs
దగ్గు తిరుపయ్య @ చిన్న రంగడు (Died) మరియు ఇతరులు. ... ప్రతివాదులు

7వ ప్రతివాది కోపూరి దయమ్మ, W/o Late రామ స్వామి, హిందూ, aged about 52 years, R/o. స్వర్ణభారతి నగర్, గుంటూరు Town & District,.
8వ ప్రతివాది గాలి కుమారి W/o మరియాదాసు, aged about 35 years, R/o. స్వర్ణభారతి నగర్, గుంటూరు Town & District,.
9వ ప్రతివాది కొండా క్రీస్తు రాణి W/o కొండా రాజేష్, aged about 27 years, R/o. కొండపల్లి అడ్డ రోడ్, విజయవాడ, కృష్ణాజిల్లా.

పై నెంబర్ గల దావా లో 7వ ప్రతి వాది నుండి 9వ ప్రతివాదులకు పైకోర్టు వారి ద్వారా పంపిన దావా సమన్లు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీకోర్టువారు సబ్‌స్టిట్యూట్ ఉత్తర్వుల ప్రకారము ది. 07-07-2025 వ తేదీన ఉదయం 10-30 గం॥ లకు శ్రీ కోర్టువారి ఎదుట గాని న్యాయవాది ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలుపగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానం చేయబడును.

(ఈ నోటీసు కోర్టు వారి ఆదేశాల మేరకు జారీ చేయబడినది)

వాయిదాతేది:07-07-2025

కావూరి జాలారావు
వాది తరఫు న్యాయవాది
పిడుగురాళ్ల టౌన్. పల్నాడు జిల్లా
సెల్ నెం. 9989006559

మలబార్ గోల్డ్ కొత్త ఆవిష్కరణలు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: ప్రముఖ వజ్రాభరణాల అమ్మకం దారు మలబార్ గోల్డ్ , డైమండ్స్ సంస్థ బుధవారం కొత్త ఆవిష్కరణ నువ మైన్ డైమండ్స్ ను ఆవిష్కరించి, బాలీవుడ్ ఐకాన్ కరీనా కపూర్ ఖాన్ తో ప్రచార కార్యక్రమం ప్రారంభించినట్లు మచిలీపట్నం మలబార్ గోల్డ్ షోరూం హెచ్ ఓ డి నాశ్విక్ మార్కింగ్ హెడ్ వీరకృష్ణ తెలియజేశారు. ప్రపంచంలోని అతిపెద్ద మరియు నమ్మకమైన బంగారు మరియు డైమండ్ ఆభరణాల రిటైలర్లలో ఒకటైన మలబార్ గోల్డ్ , డైమండ్స్, తమ తాజా నేచురల్ డైమండ్ ఆభరణాల సేకరణను ఆవిష్కరించింది. ఆధునిక శైలి మరియు అభివ్యక్తిని ప్రతిబింబించే ఈ సేకరణలో మినిమలిస్ట్ లగ్జరీకి కొత్త రూపాన్ని అందించినట్లు షోరూం ప్రతినిధులు తెలియజేశారు .ఈ కొత్త కలెక్షన్ ప్రచారానికి బ్రాండ్ అంబాసిడర్ కరీనా కపూర్ ఖాన్ ముందుండగా, ప్రచార సందేశంగా ఇది ఆధునిక మహిళల శక్తి, అనేక రంగుల వ్యక్తిత్వం, శైలి, ఆత్మవిశ్వాసాన్ని సెలబ్రేట్ చేస్తోందనీ ప్రకటించారు. ఈ కలెక్షన్‌లో 2-ఇన్-1 రింగ్స్, జిప్పర్ స్టైల్ హారాలు, రొటేటింగ్ బాంగిల్స్, ఇటాలియన్ గొలుసులు వంటి సజనాత్మక నమూనాలు ఉన్నాయి. ముంబైలోని మలబార్ డైమండ్ డిజైన్ స్టూడియోలో తయారైన ఈ ఆభరణాలు ప్రతి రూపంలో ఆధునికతను ప్రతిబింబిస్తాయి. 0.30 క్యారెట్‌కి పైగా ప్రతి డైమండ్‌కి డబుల్ సర్టిఫికేషన్ ఉంటుందన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి-చల్లపల్లి

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయం అని చల్లపల్లి మండల ఎన్ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్ అన్నారు. బుధవారం వెలివోలు ఎస్సీ కాలనీలో ఇటీవల అగ్ని ప్రమాద కారణంగా కట్టుబట్టలతో మిగిలిపోయిన బాధితురాలు కొడాలి ఝాన్సీకి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం సహాయం అందచేశారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ వారి సహకారంతో స్టీల్ సామాగ్రి సెట్, హెవీ టార్పాలిన్ అందచేశారు. చల్లపల్లి సబ్ బ్రాంచ్ ద్వారా నిత్యావసర సరుకులు, బియ్యం, దుప్పట్లు, చీర అందచేశారు. సీనియర్ జర్నలిస్ట్ కుంపటి బాబూరావు రెండు చీరలు అందచేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చల్లపల్లి సబ్ బ్రాంచ్ చైర్మన్ నడకుదురు లీలా బ్రహ్మేంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు పేరం మధుసూధనరెడ్డి, ఆకురాతి హరిప్రసాద్, ట్రెజరర్ ఎండీ.ఏ.కే.జిలాని, కావూరి సాల్మన్ రాజు, బళ్ళ మధుసూదనరావు పాల్గొన్నారు.

చెరువు ఆక్రమణపై సిపిఎం నిరసన

ప్రజాశక్తి-మోపిదేవి

దళితుల స్వాధీనంలో ఉన్న చెరువును ఉత్తర చిరువోలులంక గ్రామానికి చెందిన నడకుదుటి సురేష్ అక్రమ తవ్వకాలకు పాల్పడి మట్టి తరలిస్తున్న నేపథ్యంలో బుధవారం మోపిదేవి మండల సిపిఎం నాయకులు చెరువు తవ్వకం పనులను పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. కోర్టు కేసు పెండింగ్లో ఉన్న చెరువును ఆక్రమణల చెర నుంచి విడిపించాలని సిపిఎం మండల కార్యదర్శి సిరివెళ్ల రాజశేఖర్ డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ మేడపాటి శ్రీవిద్యను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కర్ర

వెంకటేశ్వరరావు, కొమ్ము జయరావు, దోనే సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

నిమ్మకూరులో మంత్రి లోకేష్‌కు స్వాగతం

ప్రజాశక్తి-పామర్రు: విద్యాశాఖ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్‌కు నిమ్మకూరు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మచిలీపట్నంలోని కష్ణ యూనివర్సిటీ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు వెళతున్న లోకేష్‌కు స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరు పల్లి గణేష్ పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు. నిమ్మకూరు గ్రామ మహిళలు మంత్రి లోకేష్‌కు హారతులు ఇచ్చి బొట్టుపెట్టి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, పార్లమెంటుకార్యదర్శి చాట్ల పెద రమేష్, పామర్రు పంచాయతీ సభ్యుడు మంతెన రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

'జగన్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి'

ప్రజాశక్తి-అవనిగడ్డ: సింగయ్య మృతికి కారణమైన పులివెందుల ఎమ్మెల్యే వైయస్ జగన్మోహన్‌రెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని టిడిపి ఎస్సీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి కర్ర సుధాకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం అవనిగడ్డలో నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పోలీసులు వంద మందికి పరిమితం కావాలని చెప్పినప్పటికీ పట్టించుకోకుండా జగన్ బలం నిరూపించుకోవాలని చేసిన ప్రయత్నం కారణంగానే ముగ్గురు మృతిచెందారని విమర్శించారు. జగన్‌ను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపించడంతో పాటు ఆయనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని సుధాకర్ డిమాండ్ చేశారు.

27న విగ్రహాల ఏర్పాటుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం నడిబొడ్డున ఉన్న గాంధీ బొమ్మ సెంటర్లో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ సీఎం ఎన్టీఆర్‌ల నూతన కాంస్య విగ్రహాల ఏర్పాటుకు ఈ నెల 27న శంకుస్థాపన చేయనున్నట్లు ఎండిఓ స్వర్ణలత తెలిపారు. ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ నుండి పోలీస్ స్టేషన్ వరకు రహదారి విస్తరణ చేపట్టామన్నారు. రహదారి విస్తరణలో భాగంగా గాంధీ బొమ్మ సెంటర్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ఎన్టీఆర్, మహాత్మా గాంధీ విగ్రహాలను పక్కకు జరిపి కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. విగ్రహాల నిర్మాణానికి శుక్రవారం ఉదయం 9:30 గంటలకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

ఆసుపత్రిలో ఉన్నతాధికారుల ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: జిల్లా సర్వజన ఆస్పత్రి నిర్వహణ పారిశుధ్యంపై తీసుకున్న చర్యలు

పరిశీలించేందుకు బుధవారం విజయవాడ డిఎంఈ కార్యాలయం నుంచి ఉన్నతాధికారులు ఆకస్మిక పర్యటనకు వచ్చారు. జిల్లా సర్వేజనాస్పత్రి ఉప్పు పర్యవేక్షణ అధికారి డాక్టర్ భానుమూర్తి ఇతర వైద్యాధికారులు తనిఖీ నిమిత్తం వచ్చిన అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ డి వెంకటేశ్వరావు కు సహకరించారు. శానిటేషన్ పరికరాలు సెక్యూరిటీ పార్కింగ్ విభాగాల పనితీరు మెచ్చుకున్నారు హాస్పిటల్ నిర్వహణ బాగుందని ఉన్నతాధికారులు ఆసుపత్రి సూపరిండెట్ డాక్టర్ ఆశాలతను అభినందించారు.

కైరా డెయిరీ ప్రతినిధుల పర్యటన

ప్రజాశక్తి-గన్నవరం: దేశంలోనే అందుబాటులో ఉన్న అత్యాధునిక సాంకేతికతతో నిర్మించిన కృష్ణా మిల్క్ యూనియన్ ప్రాజెక్టు కామధేను, వీరవల్లి ప్లాంట్‌ను బుధవారం ఎన్‌డిడిబి సూచనల మేరకు పంజాబ్ డెయిరీ ఫెడరేషన్‌లోని కైరా డెయిరీ ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా కైరా డెయిరీ పాలకవర్గ సభ్యులు, అధికారులు మాట్లాడుతూ ప్రాజెక్ట్ కామదేను వీరవల్లి ప్లాంట్, ఆటోమేటెడ్ ప్లాంట్స్‌కి ఒక రోల్ మోడల్ లాంటిదని, ఈ ప్లాంట్‌ని అతి తక్కువ కాలంలో అత్యద్భుతంగా నిర్మించిన కృష్ణా మిల్క్ యూనియన్‌కు, చైర్మన్ చలసాని ఆంజనేయులుకి, మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబుకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కృష్ణా మిల్క్ యూనియన్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డెయిరీ వైస్ చైర్మన్ ఉపేందర్ సింగ్, డైరెక్టర్ రమన్దీప్ సింగ్, జనరల్ మేనేజర్ హర్మేందర్ సింగ్ సందు, ఇంజనీరింగ్

మేనేజర్ హజూర్ సింగ్, ప్రాజెక్ట్ కామధేను ప్లాంట్ హెడ్ ఎం.సరిత పాల్గొన్నారు.

ఇరాన్‌పై అమెరికా దాడికి నిరసన

ప్రజాశక్తి-గుడివాడ : ప్రపంచ పోలీసు లాగా ప్రవర్తిస్తున్న అమెరికా దుష్ట విధానాలను శాంతి కాముకులంతా ఐక్యంగా తిప్పికొట్టాలని సీపిఎం సీనియర్ నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక నెహ్రూ చౌక్ సెంటరులో ఇరాన్‌పై అమెరికా దాడికి నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సీపి రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దేశాలాన్నీ వ్యతిరేకస్తున్నా పట్టించు కోకుండా పాలస్తీనాపై పాశవికంగా దాడి చేస్తున్న ఇజ్రాయిల్‌ను అమెరికా సమర్థించటం సిగ్గు చేటన్నారు. యుద్ధాలు ప్రజా జీవితాన్ని నిర్వీర్యం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపిఎం నాయకులు పి రజని, లంకా సురేంద్ర, శివ నాగ మల్లేశ్వరరావు, ఆర్ కొండా, ఎలీషారావు, నారాయణ, వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

యువకునిపై హత్యాయత్నం

ప్రజాశక్తి-మొవ్వ: మొవ్వ మండలం పెడసనగల్లు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బార్లపూడి గ్రామానికి చెందిన గోవాడ రాజేష్‌కు, దాసరి కామరాజు మధ్య సోమవారం రాత్రి జరిగిన గొడవ హత్యాయత్నానికి దారి తీసింది. దీనికి సంబంధించిన కూచిపూడి ఎస్సై కేఎన్ విశ్వనాథ్ తెలిపిన వివరాల ప్రకారం... రాజేష్ పిన్ని స్వరూపరానితో కామరాజు సహజీవనం చేస్తున్నాడు. ఆమెతో తరచుగా గొడవ పడుతూ కొట్టడంతో ఈ విషయమై కామరాజును రాజేష్ నిలదీశాడు. ఈ క్రమంలో రాజేష్‌ను చాకుతో కామరాజు పొడిచాడు. రాజేష్ విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీనిపై రాజేష్ తండ్రి వెంకటరావు కూచిపూడి పోలీస్‌స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. కామరాజును కూచిపూడి ఎస్సై విశ్వనాథ్ అరెస్టు చేసి బుధవారం అవనిగడ్డ కోర్ట్‌కు హాజరుపరచగా రిమాండ్‌కు పంపారు.

నిందితునికి రిమాండ్

ప్రజాశక్తి-ఉంగుటూరు: మండలంలోని ఆత్కూరుకు చెందిన పులపాక జోజి తన భార్యపై దాడి చేసినందుకు గన్నవరం న్యాయస్థానం 14 రోజులు రిమాండ్ విధించింది. జోజికి 16 సంవత్సరాల క్రితం రజినితో వివాహం జరిగింది. వారికి ఇద్దరు సంతానం. జోజి గత కొంతకాలంగా మద్యానికి బానిసై భార్యను తరచూ వేధిస్తూ ఉండేవాడు. ఈ నెల 12న రజనీపై దాడి చేసి గాయపరచడంతో ఆమె ఆత్కూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీనిపై ఎఎస్ఐ ఆంజనేయులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. జోజిని గన్నవరం జెఎఫ్‌సిఎం కోర్టులో హాజరపరచగా న్యాయమూర్తి గాయత్రి 14 రోజులు రిమాండ్ విధించారు.

సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కోడూరు: ప్రభుత్వం సబ్సిడీలో అందిస్తున్న విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోడూరు మండల వ్యవసాయ అధికారి ఎం శ్రీధర్ తెలిపారు. కోడూరు మండలంలో జీలగ విత్తనాలు 40 క్వింటాలు, 5204 వరి విత్తనములు 380 క్వింటాలు రైతు సేవా కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 25 కేజీల బీపీటీ బస్తా రూ.950కు అందించేందుకు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. విత్తనాు కావలసిన రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాల వద్దకు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డ్, ఫోన్ తీసుకువెళ్లి సంప్రదించాలని తెలిపారు.

మండలికి విమర్శించే అర్హత లేదు : గౌతమ్

ప్రజాశక్తి-అవనిగడ్డ: జగన్‌ను విమర్శించే అర్హత ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌కు లేదని వైసీపీ యువనేత బడే గౌతమ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బుద్ధప్రసాద్‌కు గాంధీ సిద్ధాంతాలపై నమ్మకం ఉంటే ఇప్పటివరకు నాలుగు పార్టీలు ఎందుకు మారారో చెప్పాలన్నారు ఎమ్మెల్యే నాయకత్వంలో అవనిగడ్డలో బియ్యం, మట్టి, మద్యం, ఇసుక మాఫియాలు పేట్రేగిపోతున్నాయన్నారు. శవ రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడమే కూటమి లక్ష్యంగా మారిపోయిందన్నారు.

పండ్ల మార్కెట్‌ను నున్నకు తరలించాలని వినతి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విజయవాడ, కేదారేశ్వరపేట పండ్ల మార్కెట్‌ను నున్న మ్యాంగో మార్కెట్ ప్రాంతానికి తరలించాలని పండ్ల వ్యాపారస్తులు కోరుతున్నారు. భవానీపురం ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ , బీజేపీ కార్పొరేటర్ బుల్లా విజయ్‌ను కలిసి పండ్ల వ్యాపారస్తులు బుధవారం వినతి పత్రం అందించారు. యాభై ఏళ్ల క్రితం ఈ పండ్ల మార్కెట్ కాశేశ్వరరావు మార్కెట్‌లో కలిసి ఉండేదని అప్పట్లో ఏర్పడిన రద్దీ కారణంగా ఊరి శివార ప్రాంతమైన కేదారేశ్వరపేటకు తరలించారని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కేదారేశ్వరపేట మార్కెట్ ప్రాంతంలో ట్రాఫిక్ పెరుగుతూ వస్తుంది. రోజుకి సుమారు 200 నుండి 300 వరకు లారీలు లోడింగ్, అన్ లోడింగ్‌కు ఈ ప్రాంతానికి వస్తున్నాయన్నారు. భారీ వాహనాల వల్ల జన జీవనానికి ఆటంకం కలగడంతో పాటు దురదృష్టవశాత్తు అనేక ప్రమాదాలు కూడా జరుగుతున్నాయన్నారు. బైపాస్‌కు అతి సమీపంలో 23 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఉన్న నున్న మ్యాంగో మార్కెట్ ప్రాంతానికి పండ్ల మార్కెట్ ను తరలించి వ్యాపార అభివృద్ధికి సహకరించాలని పండ్ల వ్యాపారస్తులు కోరుతున్నారు. 250 మందికిపైగా వ్యాపారస్తులు ఉన్న ఈ మార్కెట్ లో 30 మంది మాత్రమే మార్కెట్ తరలింపునకు ఆసక్తి చూపకపోవడంతో మిగిలిన వ్యాపారస్తులు ఇబ్బంది పడుతున్నామని వాపోతున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్తామని కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు.

అనుమానిత ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : అనుమానిత ఫోన్ కాల్స్ పట్ల ఇబ్రహీంపట్నం ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇబ్రహీం పట్నం సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎ.చంద్ర శేఖర్ సూచిం చారు. ఇబ్రహీం పట్నం పరిసర ప్రాంతాల్లో ఈ మధ్య కాలంలో సైబర్ క్రైమ్, అనుమానిత ఫోన్ కాల్స్ పెరిగినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మీ పేరుతో అరెస్ట్ వారెంట్ జారీ అయిందని ఎవరైనా భయ పెట్టినా, మీరు స్పందించక పోతే, వెంటనే అరెస్ట్ ఆర్డర్ అమలవుతుంది" అని బెదిరించినా, మీ మీద నాన్-బెయిలబుల్ కేసు నమోదైందని చెబుతున్నా, మీ కేసు లా ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలకు పంపించామని బెదిరిస్తున్నారని, అరెస్టుకు ముందు ఇది మీకు చివరి హెచ్చరిక అని బెదిరింపులకు దిగుతున్నారు. ఆదాయ వనరులను ఒక సంవత్సర కాలానికి లెక్క కట్టి దానిలో సగం డబ్బులను పంపమని బెదిరిస్తున్నారని తెలిపారు. ఇలాంటి ఫేక్ కాల్స్ కు స్పందించవద్దని, సీబీఐ, ఈడీ, కస్టమ్స్, పోలీస్ లేదా ఇతర విచారణ ఏజెన్సీలు వీడియో కాల్ లేదా మెసేజ్ ల ద్వారా అరెస్టులు చేయవని అవగాహన కల్పించారు. ఎవరైనా మీ వద్ద నుంచి ఓటిపి, ఖాతా వివరాలు లేదా చెల్లింపు సమాచారం అడిగితే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. తెలియని ఖాతాలకు ఎలాంటి లావాదేవీలు చేయవద్దని సూచించారు. ఇలాంటివి ఏమైనా జరిగితే దగ్గరలో ఉన్న స్థానిక పోలీస్ వారిని వెంటనే సంప్రదించాలి అని తెలిపారు.

త్వరలో తృప్తి క్యాంటీన్లు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ : నెల్లూరులో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన తృప్తి క్యాంటీన్‌కు, ప్రజల నుంచి ఆదరణ ఉందని మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్‌భరత్ అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని పంజా సెంటర్, షాదీఖానా సమీపంలోని తృప్తి క్యాంటీన్‌ను సందర్శించారు. బుధవారం భారత ఓవర్సీస్ బ్యాంక్, విజయవాడ ప్రాంతీయ కార్యాలయం ద్వారా తృప్తి క్యాంటీన్ ఎస్‌హెచ్‌జి మహిళా లబ్దిదారులకు రుణ మంజూరు లేఖల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయవాడలో 4 క్యాంటీన్లను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఒబి అధికారులు, విజయవాడ నగరపాలక సంస్థ, ప్రాజెక్ట్ ఆఫీసరు (యు.సి.డి), మెప్మా అధికారులు పాల్గొన్నారు.

మహిళా పాలిటెక్నిక్ ట్రైనింగ్ సెంటర్ పరిశీలన

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలో మహిళా పాలిటెక్నిక్ ట్రైనింగ్ సెంటర్ ను నందిగామ మున్సిపల్ కమిషనర్ లోవరాజు బుధవారం పరిశీలించారు. నందిగామలో కేంద్రీయ విద్యాలయాలు త్వరితగతిన ప్రారంభించటానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నందిగామ పురపాలక సంఘ పరిధిలో తాత్కాలికంగా కేంద్రీయ విద్యాలయాన్ని మహిళా పాలిటెక్నిక్ ట్రైనింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితిని పర్యవేక్షించి పై అధికారులకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు. శాశ్వత భవనాలు నిర్మించటానికి 2 సంవత్సరాల క్రితం ప్రతిపాదించిన స్థలాలను కూడా సందర్శించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. ఫణి శ్రీనివాసరావు ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణాలకు స్థలాలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ లోవరాజు

పలుచోట్ల యాంటీ డ్రగ్స్‌పై అవగాహన

కంచికచర్లలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

ఇబ్రహీంపట్నంలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - కంచికచర్ల : సమాజ శ్రేయస్సుకు మాదకద్రవ్యాల నియంత్రణ ఎంతో ముఖ్యమని, విద్యార్థులు గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల బారిన పడితే భవిష్యత్ అంధకారమవుతుందని, డ్రగ్స్ ఆరోగ్యంతోపాటు జీవితాన్ని, కుటుంబాన్ని నాశనం చేస్తుందని ట్రైనీ డి సి పి బొంతా పావని పిలుపునిచ్చారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండలంలోని పరిటాల యమ్ వి ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనీ డీసీపీ పావని మాట్లాడుతూ డ్రగ్స్ ఒక వ్యక్తిని మాత్రమే కాదు కుటుంబాన్ని, సమాజాన్ని, దేశాన్ని కూడా నాశనం చేస్తుందని, యువత తమ శక్తియుక్తులను మత్తు పదార్థాలకు అలవాటుపడి వధా చేసుకోవద్దన్నారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అనంతరం కంచికచర్ల పోలీసుల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ఎం.వి.ఆర్ కళాశాల విద్యార్థులతో కలిసి యాంటీ డ్రగ్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులచే డ్రగ్స్ కి నో చెప్పండి అంటూ నినాదాలు చేయించారు. పట్టణంలోని నెహ్రూ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా నందిగామ ఏసీపీ ఏబిజి తిలక్ మాట్లాడుతూ యువత ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసే మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా రూపుమాపేందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నందిగామ గ్రామీణ సిఐ డి చవాన్, కంచికచర్ల ఎస్సై బోనగిరి రాజు, పోలీసు సిబ్బంది, పెద్ద ఎత్తున కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** వాసవ్య మహిళా మండలి కమ్యూనిటీ మెంటల్ హెల్త్ ప్రోగ్రాం, ది లివ్ లవ్ లాఫ్ ఫౌండేషన్ వారి సహకారంతో గత సంవత్సర కాలంగా ఎన్నో అవగాహన కార్యక్రమాలు ఇబ్రహీంపట్నం మండలంలో చేపడుతున్నారు. జూన్ 26 ప్రపంచ మాదక ద్రవ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం పరిధిలోని ప్రాజెక్టు బెనిఫిషరీలు, ప్రాజెక్టు కేర్ గీవర్ సపోర్టు గ్రూపు సభ్యులకు, స్థానికులకు గవర్నమెంట్ డి అడిక్షన్ విజయవాడ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇబ్రహీంపట్నం ఫెర్రీ గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన సైకియాట్రిస్ట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి.స్వరాజ్యలక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఫెర్రీ స్థానికులు, కమ్యూనిటీ మెంటల్ హెల్త్ ప్రోగ్రాం బెనిఫిషరీలు, వాసవ్య మహిళా మండలి ప్రాజెక్టు సిబ్బంది, డి అడిక్షన్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి.స్వరాజ్యలక్ష్మి కౌన్సిలర్ భవాని పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

విజయవాడ : ఎంజి రోడ్‌లో ఉన్న స్వగృహ ఆహారాలు, మెట్రో షు షో రూమ్, వర్తక భవనం, మర్కంటైల్ భవనాన్ని బుధవారం వీఎంసి సిబ్బంది ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించే విధానం, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా ఆర్పాలి వంటి విషయాలపై అవగాహన కల్పించారు, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వల్ల స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

డంపింగ్ యార్డుగా కోకిలంపాడు - కట్టలేరు బ్రిడ్జి

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం కోకిలంపాడు కట్టలేరు వాగు బ్రిడ్జి డంపింగ్ యార్డ్ ను తలపిస్తోంది. దీంతో బ్రిడ్జి ప్రమాద హెచ్చరిక గంట మోగిస్తున్నా అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వేసవిలో తిరువూరు పట్టణంలో ప్రజలకు విక్రయించిన కొబ్బరి నీళ్లను విక్రయించిన చిరు వ్యాపారులు ఖాళీ కొబ్బరి బొండాలను నగర పంచాయతీ డంపింగ్ యార్డులో పడేయకుండా తీసుకెళ్లి బ్రిడ్జి కింద గుట్టలుగా వేస్తున్నారు. దీనితో వాగులో నీళ్లు ప్రవహించటానికి బ్రిడ్జి కింద ఉన్న ఖానాలలో రెండు ఖానాలు కొబ్బరి బొండాలతో పూర్తిగా మూసుకుపోయాయి. బ్రిడ్జికి ఎగు వున అర కిలో మీటర్ దూరంలో ఉన్న కట్టలేరు డ్యామ్ నుండి వచ్చే వరద ఉధృతి బ్రిడ్జి వద్ద పోటెత్తి బ్రిడ్జి ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఉంటుందని రైతులు, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. నిత్యం వాహన దారులతో, బాటసారులతో రద్దీగా ఉండే బ్రిడ్జిపై ప్రయాణం చేయాలంటే ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకోవాల్సిందేనని ప్రజలు భయపడుతున్నారు. కొబ్బరి బొండాలతో బ్రిడ్జి ఖానాలను మూసివేస్తూ డంపింగ్ యార్డుగా మారినా మైనర్ ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ముదురుతున్న పేరు వివాదం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని కొత్త నాగులూరు గ్రామంలో ఎస్సీ మాదిగలు నివసిస్తున్న ప్రాంతానికి పేరు విషయంలో వివాదం రోజు రోజుకు ముదురుతుంది. 1996 లో నాటి ప్రభుత్వంలో ఎమ్మెల్యే జ్యేష్ఠ రమేష్ బాబు కృషితో దాతలు ముందుకు రావడంతో యం 4.72 సెంట్లు భూమిని పేదలైన ఎస్సీ మాదిగలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేశారు, ఎస్సీ మాదిగలు నివసిస్తున్న తమ కాలనీకి స్వాతంత్ర సమరయోధుడు, స్వాతంత్ర్య భారత మొదటి ఉప ప్రధాని డాక్టర్ బాబూజగజ్జీవన్ రాం పేరు పెట్టుకుం టామని అనుమతులకు దరఖాస్తు చేసి ఆర్చీ పనులను ప్రారంభించారు. ఈ కాలనీకి గతంలోనే స్థానిక టిడిపి నాయకుడు విజయబాబు పేరుతో బోర్డు పెట్టారు. కొంత కాలం తరువాత ఆ బోర్డును తొలగిం చారు. తిరిగి గత మే నెలలో విజయబాబు పేరుతో బోర్డు పెట్టారు. దీంతో ఎస్సీ మాదిగలు రెండుగా విడిపో యారు. వీరిద్దరి మధ్య జరుగుతున్న పేరు వివా దం ఎంతవరకు వెళ్తుందో చూడాల్సిందే.

వాహనాలు తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ నరేష్

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - నందిగామ : వై జంక్షన్ వద్ద వాహనాలను ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ బుధవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని మైనర్లకు వాహనాలను తల్లి, దండ్రులు ఇవ్వవద్దని అన్నారు. చట్టాలు కఠిన తరంగా ఉన్నాయన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, రోడ్డు ప్రమాదాల్లో ప్రమాదాల నుంచి అది కాపాడుతుందని అన్నారు. యువతలో మార్పు రావాలని, చాలామంది మొబైల్ మాట్లాడుతూ, ఫోన్లో పాటలు వింటూ, డ్రైవింగ్ చేస్తున్నారని, అలా చేస్తే మీరు ప్రమాద బారిన పడినట్లే అన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి - వత్సవాయి : రసాయన ఎరువులు పురుగుమందులు వినియోగం లేకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగుచేసేవడితే ఆరోగ్యకరమైన ఆహారాన్ని సమాజానికి అందించవచ్చని నియోజకవర్గ పకృతి వ్యవసాయ ట్రైనర్ ఎన్నూర్లప్ప అన్నారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ పెనుగంచిప్రోలు మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సాగు విధానాలను వివరించారు. ఖరీఫ్‌లో భూమిని సిద్ధం చేసుకునేందుకు ముందుగా 30 రకాల విత్తనాలను పొలంలో పచ్చిరొట్ట వేస్కోవాలని తెలిపారు. ఒక ఎకరానికి సరిపోను విత్తనాలతో ఉన్న కిట్లను రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు.

కాల్వలు వెలవెల... సాగు ఎలా?

ప్రజాశక్తి-గన్నవరం: సాగునీటితో ప్రవహించాల్సిన పంట కాలువలు తూడు, గుర్రపుడెక్కతో నిండిపోయాయి. తూడు నిర్మూలనకు చర్యలు చేపట్టామంటూ అధికారులు చెబు తున్న మాటలు వాస్తవ రూపం దాల్చటం లేదు. ఏ పంట కాలువ చూసినా తూడు, గుర్రపుడెక్కతో నిండి అస్తవ్యస్తంగా దర్శనమిస్తున్నాయి. గన్నవరం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో 62 వేల ఎకరాల్లో సాగుభూమి ఉంది. ప్రధానంగా వరి, చెరకు, ఇతర వాణిజ్య పంటలను రైతులు సాగు చేస్తుం టారు. ఇక్కడ సాగు బోర్ల సదుపాయం మీదే కాకుండా కాలువల ఆధారంగా కూడా సాగుతుంది. కాలువ నీటిపై ఆధారపడి సాగుకు అవసరమైన నీటిని సమకూర్చుకోవటంతో పాటుగా పంట పొలంలో అధికంగా ఉన్న మురుగును పక్కనే ఉన్న బుడమేరు కాలువలోకి వదులుతారు. గన్నవరం సెక్షన్ పరిధిలో ఏలూరు కాలువ, ఉంగుటూరు కాలువ, బుడమేరు కింద అనేక పంట కాలువలు ఉన్నాయి. వీటికి అనుబంధంగా పొలాల్లో మురుగు తరలించేందుకు మురుగు కాలువలు కూడా ఉన్నాయి. సెక్షన్ కింద 45 వేల ఎకరాల్లో సాగు భూమి ఉంది. ఇటీవల కాలువల్లో తూడు, గుర్రపుడెక్క తొలగింపునకు రూ.60 లక్షలు నిధులు కేటాయించారు. ఈ నిధులతో పలు ప్రధాన కాలువల్లో తూడు, పూడికతీత తొలగిం పులు నిర్వహించారు. అయితే మెజారిటీ కాలువల్లో ఎక్కడ చూసినా తూడు, గుర్రపుడెక్క కనిపిస్తోంది. వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోయి ఉన్నాయి. తూడు మొలిచి పంట కాలువలు బోదెలు ఆనవాలు కోల్పోయాయి. తూడు తొలగింపు పనులు సరిగా సాగకపోవటంతో సాగునీటికి తిప్పలు తప్పవంటూ రైతులు వాపోతున్నారు.

మరమ్మతుల పేరుతో ఏలూరు కాలువకు నీరు విడుదల చేయలేదు. అయితే వర్షాలు పడుతుండడంతో ఇక్కడి పరిసరాల్లో భూములను దమ్ములుచేయటంతో పాటుగా వరి నారుమడులను కూడా పోసుకున్నారు. వరి నారుమడులు నాట్లకు సిద్ధమవుతున్నాయి. అయినా నేటికీ పంట కాలవుల్లో తూడు తొలగింపులు పూర్తి స్థాయిలో జరగలేదు. ఎక్కడ చూసినా తూడు, మేట వేసుకున్న జమ్మి మాత్రమే కనిపిస్తోంది. పంట కాలువలకు ఇంకా నీరు చేరలేదు. దీంతో కాలువ చివరి భూములకు సాగునీరు చేరే అంశం ప్రశ్నార్థకంగా మారింది. కాలువలు తూడు తొలగిం పు ఎన్నడో? సాగునీరు చేరేది ఎప్పుడో? అంటూ అన్నదాతలు నిట్టూరుస్తున్నారు. కాలవ రిపేర్లు త్వరగా పూర్తిచేసి నీరు విడుదల చేయాలని కోరుతున్నారు.

సిఎం సహాయనిధి పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదరోగుల పాలిట వరంగా మారిందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం నియోజకవర్గంలోని ఇద్దరికి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధినుండి మంజూరు చేయించిన ఎల్‌ఓసిలను ఆయన అందజేశారు. మంగళవారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉంగుటూరుకు చెందిన అంబటి రంగారావుకు రూ.70 వేలు, గన్నవరం వాసి నాగసూరి లక్ష్మీ నాంచారయ్యకు రూ.2.75 లక్షల ఎల్‌ఓసిలను కుటుంబ సభ్యులకు అందజేశారు.

నేటి నుంచే రేషన్ పంపిణీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో వయో వృద్ధులకు, మంచాన పడిన వారికి, వికలాంగులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయడంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు గాను జూలై నెలకు సంబంధించిన నిత్యావసర సరుకులను ఐదు రోజులు ముందుగానే ఈ నెల 26 తేదీ నుంచి పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ డికె బాలాజీ తెలిపారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే సంబంధిత డీలర్ల ద్వారా రేషన్ సరుకులను పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు కొనసాగించడానికి వీలుగా సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని సంఘం రాష్ట్ర కోశాధికారి కె.వి.గోపాలరావు విజ్ఞప్తి చేశారు. బుధవారం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ వచ్చిన సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల తరపున వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా 1214 మెమో జారీ చేసి కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న ప్రయోజనాలన్నిటిని నిలిపేసిందని, కార్మికుల ఆగ్రహానికి గురై గత ప్రభుత్వం నామరూపాలు లేకుండా పోయిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మండల సిఐటియు కార్యదర్శి చిరువోలు జయరావు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: కామాక్షి స్వర్ణకార సంఘం సభ్యులు బందరు కోనేరు సెంటర్లో బుధవారం అన్నదానం ఏర్పాటు చేశారు. సోమేశ్వర హాల్ మార్క్ వేణుబాబు, మారోజు గిరిబాబు, కొండూరు భద్రంబాబు, బొండాడ శ్రీనివాసరావు(కొండ) బెంగాలీ అజిత్, కనకరత్నచారి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారని స్వర్ణకార సంఘం అధ్యక్షులు మానేపల్లి దుర్గారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వర్ణకార సంఘం నాయకులు గడ్డం రాజు, నాయకులు వాసాబత్తుల శ్రీనివాస్, శేషు బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-ఉంగుటూరు: వెల్దిపాడు అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా గన్నవరం ఐసిడిఎస్ సిడిపిఓ జి.మంగమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలంతా ఐదు సంవత్సరాల్లోపు వారని, ఆ వయసులోనే వారికి మెదడు పూర్తిస్థాయిలో ఎదుగుతుందని అన్నారు. దానిని గమనంలో ఉంచుకుని వారి ఆలోచనలకు అనుగుణంగా విద్య, ఆటలు, పాటలు, సమయానుకూలంగా ఆహారం అందించాలన్నారు. అనంతరం 15 మందికి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లాం నాగేశ్వరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మాదేవి పాల్గొన్నారు.

'మత్తు' అనర్థాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-నందివాడ: తెలిసి తెలియని వయసులో సరదాకు మొదలుపెట్టిన మత్తు పదార్థాల వాడకం, తరువాత భవిష్యత్తు అంధకారంగా మారే వరకు వదలవని ఎస్సై శ్రీనివాస్ హెచ్చరించారు. నందివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలైతే ఆరోగ్యం దెబ్బతినడమే కాక సమాజంలో గౌరవం కూడా కోల్పోతామని చెప్పారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారు చదువులో వెనుకబడటంతో పాటు జ్ఞాపకశక్తి మందగించి ఏ విషయంపైనా దృష్టి సారించలేరన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవికుమార్ పాల్గొన్నారు.

ఘంటసాల: ఘంటసాల మండలం జిల్లా పరిషత్ హైస్కూల్లో చల్లపల్లి సిఐ ఈశ్వరరావు, ఘంటసాల ఎస్సై ప్రతాపరెడ్డి

బుధవారం మత్తు మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ తప్పకుండా పాటించాలని సూచించారు

విద్యా సామాగ్రి అందజేత

ప్రజాశక్తి-పమిడిముక్కల: పెనుమెత్స గ్రామంలో ఎంపీయుపి స్కూల్లో ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు సంవత్సరం మొత్తానికి సరిపోయే నోటు పుస్తకాలను, డైరీలను, కాపీ రైటింగ్ బుక్స్‌ను మొవ్వ పూర్ణచంద్రరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు మొవ్వ రాము, హెచ్‌ఎం ఫణి కుమార్, వేణుగోపాలరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనాధాశ్రమానికి కూరగాయలు వితరణ

ప్రజాశక్తి-మోపిదేవి: మండలంలోని కోసూరువారిపాలెం నుంచి గ్రామీణ యువజన వికాస సమితి ఆధ్వర్యంలో హీల్ పారడైజ్ అనాథ ఆశ్రమానికి కూరగాయలు పంపించారు. గ్రామీణ యువజన వికాస సమితి తరపున కూటమి నాయకులు సనకా ప్రశాంత్, యక్కటి రామాంజనేయులు, పంచకర్ల నరేంద్ర, బొందలపాటి ప్రసాద్ రూ.25 వేలు విలువైన పదకొండు రకాల కూరగాయలను ఆగిరిపల్లి మండలం తోటపల్లిలోని హీల్ పారడైజ్ అనాథ ఆశ్రమానికి పంపించారు. నియోజకవర్గ యువనాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ కూరగాయల ఆటోను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, అరజా కిరణ్ కాంత్, సనకా ప్రదీప్, యక్కటి వెంకటేశ్వరరావు,

యక్కటి హనుమాన్ ప్రసాద్, బచ్చు శ్రీహరి, రేపల్లె పిచ్చేశ్వరరావు, యడ్లపల్లి లక్ష్మణరావు (బుజ్జి) తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి-ఉంగుటూరు: పాలిటెక్నిక్‌లో ప్రతిభను కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ఉషారామా ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల చైర్మన్ సుంకర రాంబ్రహ్మం శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం రాంబ్రహ్మం మీడియాతో మాట్లాడుతూ పాలిటెక్నికల్ స్టేట్ బోర్డ్ విడుదల చేసిన ఫలితాలలో తమ కళాశాలలో అత్యధిక మంది 90 శాతానికి పైగా మార్కులతో ఉత్తీర్ణత సాధించడం గర్వకారణమని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించడం ద్వారా వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. మంచి ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు చేసిన కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తగ్గుతున్న స్కూళ్లు : పెరుగుతున్న బ్రాందీ షాపులు

ప్రజాశక్తి - విస్సన్నపేట : స్కూలు తీసేస్తున్నారని, బ్రాందీ షాపులు పెడుతున్నారని విమర్శించారు. సిపిఎం మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు అన్నారు. విస్సన్నపేట బీసీ కాలనీలో ఎంపిపి ఎస్ పాఠశాల విలీనంపై బుధవారం ఆయన మాట్లాడుతూ బీసీ కాలనీలో ఎంపీపీ స్కూలు 34 సంవత్సరాలుగా నడుస్తుందని ప్రస్తుతం మూడు, నాలుగు, ఐదు, తరగతులు తీసివేశారన్నారు. ఈ స్కూలు కాలనీ ఏర్పడినప్పుడు నుంచి 42 మంది విద్యార్థులతో నడిచిందని కానీ విలీనం అయిన తర్వాత ప్రస్తుతం 9 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారని 3,4,5 తరగతుల విలీనం చేయటం వల్ల సుమారు 1.4 కిలోమీటర్ల దూరం వెళ్లి చదవలసి వస్తుందని తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎంఈఓ సుధాకర్‌ను వివరణ కోరగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మోడల్ ప్రైమరీ స్కూల్స్ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తున్నారని అడ్మిషన్లు కూడా పెరిగాయని అన్నారు. ఒకటి రెండు తరగతులకు ఒక ఉపాధ్యాయులను ఏర్పాటు చేశామని మూడు నాలుగు ఐదు తరగతులకు నాణ్యమైన విద్య అందించేందుకు మోడల్ ప్రైమరీ స్కూల్‌కు పంపించే ఏర్పాటు చేశామన్నారు.

రిసోర్స్ పర్సన్లకు ట్యాబ్‌లు అందజేత

ట్యాబ్‌లు అందుకున్నఆర్‌పిలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని మెప్మా కార్యాలయంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చేతుల మీదగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెప్మా సిబ్బందికి ఉచితంగా అందజేస్తున్న ట్యాబ్‌లను కార్యాలయంలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్స్‌కి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ ఈ ట్యాబ్‌ల ద్వారా ఆర్పీలు తమ దైనందిన కార్యకలాపాలను సులభంగా నిర్వహించగలరన్నారు. సమాచార సేకరణ ప్రక్రియలను వేగవంతం చేయాలన్నారు. సమాచార సేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తుందని, మెప్మా ఆర్పీల పనితీరు మెరుగుపడటమే కాకుండా, పట్టణ పేదరిక నిర్మూలనకు సంబంధించిన ప్రభుత్వ పథకాలు మరింత సమర్ధవంతంగా ప్రజలకు చేరవేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ డి.తులసి వెంకట కృష్ణారావు, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, ఇర్రి నరసింహారావు, గొట్టే నాగరాజు, పేరం సైదేశ్వర రావు, నకిరికంటి వెంకట్, పట్టణ సమైక్య అధ్యక్షురాలు షేక్ నాజీమున్ పాల్గొన్నారు.

9న సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - విజయవాడ : కేంద్రకార్మిక సంఘాల ఆధ్వర్యంలో జులై 9న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని పాతపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.కోటిలింగమ్మ, పి.నైనవరం గ్రామపంచాయతీ కార్యదర్శి సంతోష్, అంబాపురం గ్రామపంచాయతీ కార్యదర్శికి యూనియన్ నాయకులు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం.సోమేశ్వరావు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులందరికీ సమస్యల పరిష్కారానికి జులై 9న జరగనున్న సమ్మె జయప్రదం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎం.సోమేశ్వరరావు, ఎం.ఆంజనేయులు, పాతపాడు గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు దుర్గారావు, శంకర్, శ్యామ్ కుమార్, వంశీ పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేస్తున్న దృశ్యం

28న శ్రీరాం అమ్మాణి కళాశాలలో జాబ్ మేళా

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఎపిఎస్ఎస్డిసి సంస్థల ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీరాం అమ్మాణి కాలేజీలో ఈ నెల 28న పది ప్రముఖ కంపెనీలతో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంఎల్ఎ శ్రీరాం తెలిపారు. ఈ జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగాపురం నరసింహారావు, పెనుగొండ రాజీవ్, రాజు, తులసి తదితరులు పాల్గొన్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్, పీజీ పూర్తి చేసిన 18 - 35 సంవత్సరాల వయసు ఉన్న యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



బోర్ల నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ 11వ వార్డు, చేపల మార్కెట్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న బోర్లను కూటమి నాయకులు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి బుధవారం ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణ కుమారి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో నందిగామ పట్టణం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లోటులో ఉన్న ఎమ్మెల్యే చొరవతో కూటమి ప్రభుత్వం అసాధ్యాన్ని సైతం సుసాధ్యం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం ప్రెస్‌క్లబ్ ఐదో వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఇబ్రహీంపట్నం ప్రెస్‌క్లబ్ ఐదో వార్షికోత్సవ వేడుకలు బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం సిఐ చంద్రశేఖర్, వైద్యాధికారి డాక్టర్ ఫర్హీన్ హాజరయ్యారు. వార్షికోత్సవం సందర్భంగా కేక్‌కట్ చేసి జర్నలిస్టు సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిహెచ్‌సిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలుస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టులు, విధి నిర్వహణతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లలో భాగంగా స్కూల్ బ్యాగులను జోజినగర్‌లోని శ్రీ దుర్గా మల్లేశ్వర యండూరి రామలింగేశ్వర రావు హైస్కూల్ విద్యార్థులకు పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమినేతలతో కలిసి అందజేశారు. కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ యండూరి శివకృష్ణ కిషోర్, పాఠశాల అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు, ప్రధానోపాధ్యాయులు మొగుళ్ళూరి కృష్ణ కుమార్ తదితరులతో కలిసి విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ముందుగా పాఠశాల ప్రధానదాత యండూరి రామలింగేశ్వరరావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ యండూరి శివకృష్ణ కిషోర్ మాట్లాడుతూ గత 65 ఏళ్లుగా ఎస్.డీ.ఎం.వై.ఆర్.ఆర్ పాఠశాల విద్యార్థులకు సేవా దక్పథంతో నాణ్యమైన విద్యను అందించడంతో పాఠశాల అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని తెలిపారు.

ఓవర్ హెడ్ ట్యాంకు వద్ద పరిశీలిస్తున్న తహశీల్దార్

తహశీల్దార్ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల కేంద్రంలో శ్రీ వేణుగోపాల ఫీలింగ్ స్టేషన్ (పెట్రోల్ బంక్), నరుకుళ్లపాడు, కుదప గ్రామాల్లోని 2 అంగన్ వాడి సెంటర్ల 149, 156లను, 40 వేల లీటర్లు, 90 వేల లీటర్ల నీటి సామర్థ్యం గల 2 మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకులను, 2 రేషను షాపులు నెం.16, 26 లను రెడ్డిగూడెం తహశీల్దార్ జె.సుశీలా దేవి ఆకస్మిక తనిఖీ చేశారు. సదరు కార్యక్రమంలో పిడియస్ డిప్యూటీ తహశీల్దార్ శివ నాగరాజు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గంధం పుల్లయ్య, పంచాయితీ సెక్రటరీలు రాజు, యువరాజు వీఆర్యోలు ఇమ్మనియేలు, జానీ సాహెబ్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటికి ఇద్దరు ఎంపిక

ప్రజాశక్తి - వత్సవాయి : ట్రిపుల్ ఐటీ కి ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం అనితశ్రీ మంగళవారం తెలిపారు. ఏడాది పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఎస్.కె రిజ్వాన(578) కె.ఉదయ్ కుమార్(567) మార్కులు రావటంతో ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు.

వివిధ రాష్ట్రాల ఫైర్ సర్వీసెస్ ఉద్యోగులకు శిక్షణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ముక్త్యాల గ్రామ సమీపంలోని కోహన్స్ లైఫ్ సైన్సెస్, బూదవాడలోని అల్ట్రా టెక్ సిమెంట్ కర్మాగారాల్లో వివిధ రాష్ట్రాల ఫైర్ సర్వీసెస్ ఉద్యోగులకు శిక్షణ ఫైర్ ఆఫీసర్ కూచిపూడి శ్రీనివాసరావు బుధవారం సందర్శించారు. ఫైర్ సర్వీసెస్ ఉద్యోగులు శిక్షణ అనంతరం వారి స్వరాష్ట్రాలకు వెళ్లనున్నారు. ఫైర్ సర్వీసెస్ ఉద్యోగులు బీహార్, హిమాచల్ ప్రదేశ్, ఒడిస్సా, న్యూఢిల్లీ రాష్ట్రాలకు చెందిన 30 మంది ఫైర్ సర్వీసెస్ ఉద్యోగులకు ఈ శిక్షణను పూర్తి చేయనున్నారు.

పైప్‌లైన్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు జలజీవన్ మిషన్ పైపులైన్ పనులను ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్య బుధవారం పరిశీలించారు. జలజీవన్ మిషన్ ద్వారా పెనుగంచిప్రోలు గ్రామానికి మంచినీటి సమస్య తీర్చుటకు రెండు కోట్ల పద్దెనిమిది లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. అయితే గత ప్రభుత్వం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 50 : 50 నిధులు కేటాయించవలసి ఉండగా గత ప్రభుత్వం తన వాటా కింద 50 శాతం నిధులు చెల్లించలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోలి ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ నాంచారయ్య, టిడిపి మండల అధ్యకక్షుడు, తదితరులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది కార్యక్రమం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మొహమ్మద్ పేట, అన్నవరం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎడిఎ భవానీ మాట్లాడుతూ ఖరీఫ్ సీజనుకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. జగ్గయ్యపేట అగ్రి లాబ్‌లో రైతులు ఉచితంగా విత్తనాలు, ఎరువులు పరీక్ష చేయించుకోవచ్చని, ప్రస్తుతం ప్రత్తి, వరి విత్తనాలు వేసేటప్పుడు చేయవలసిన యాజమాన్య పద్ధతులు తెలిపారు. రైతులందరూ విత్తనాలు బిల్స్ జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. ఇప్పటికే ఆర్ఎస్‌కె ల ద్వారా పచ్చిరొట్ట విత్తనాలు, వరి విత్తనాలు సరఫరా చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వరలక్ష్మి, హెచ్ ఓ నీలిమ, ఆర్ ఎస్ కె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు అందజేత

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పట్టణంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వివిధ వార్డుల్లో బుధవారం పర్యటించారు. 16వ వార్డు పరిధిలో జగన్నాథపురం కాలనీలోని మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన బ్యాగులు అందజేసి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను ఆప్యాయంగా పలకరించి చదువు విశిష్టతను వివరించారు. అనంతరం 16, 17 వార్డుల్లో సిసి రోడ్ల నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. 11వ వార్డు చింతల కాలనీలో పర్యటించిన ఎంఎల్ఎకు వర్షం వచ్చినప్పుడు వరదనీరు పోయే అవకాశంలేక తాము ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వివరించారు. దీంతో ఎంఎల్ఎ జెసిబితో కాల్వల్లో పూడిక తీయించారు.

రేషన్ డీలర్లతో ఆర్‌డిఓ సమీక్ష

ప్రజాశక్తి - నందిగామ : ప్రతి నెల 1వ తేది నుండి 15వ తేదీ లోపు రేషన్ సకాలంలో అందజేయాలని నందిగామ ఆర్ డి ఒ బాలకృష్ణ ఆదేశించారు. నందిగామ రెవెన్యూ డివిజన్ పరిధిలో బుధవారం రేషన్ డీలర్స్, నందిగామ సివిల్ సప్లస్ డిప్యూటీ తహశీల్దార్‌తో నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి కె.బాలకృష్ణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నెల జూన్ 26 నుంచి 30వ తారీఖు లోపు జూలై నెలకు సంబంధించి నిత్యావసర సరుకులను 65 సంవత్సరాలు పైబడిన కార్డు దారులకు, బెడ్ రిడెన్ దివ్యాంగులకు డీలర్స్ ద్వారా డోర్ డెలివరీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ తాసిల్దార్ సురేష్ బాబు, రేషన్ డీలర్ మండల అధ్యక్షులు, డీలర్లు, సివిల్ సప్లైస్ డిప్యూటీ తహశీల్దార్ రామ్మూర్తి రెడ్డి, సుమతి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నందిగామ ఆర్‌డిఓ బాలకృష్ణ

బ్యాంకింగ్ సేవలపై అవగాహన తప్పనిసరి

మాట్లాడుతున్న కలహస్తి

ప్రజాశక్తి - గుడివాడ : యువత బ్యాంకింగ్ వ్యవస్థ పట్ల అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరం అని, డిజిటల్ ప్రపంచంలో మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం గుడివాడ ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రాంగణంలో డిపాజిటర్ ఎడ్యుకేషన్ అవగాహన వర్క్‌షాప్‌ను ఆర్టిడ్స్ (సమీకత గ్రామీణ గిరిజనాభివద్ధి సేవా సంస్థ, కట్టేవరం, తెనాలి), రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా డా॥ఎన్.కలహస్తి, ఆర్.ఎస్. శంకర్ రావు (మాజీ బ్యాంక్ మేనేజర్) ఆదిత్య కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ఆర్బీఐ నియమాలు, ప్రభుత్వ పథకాలు, లోన్లు, సబ్సిడీ లోన్లు, బ్యాంక్ ఖాతాల నిర్వహణ తదితర అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. విద్యార్థులతో ప్రత్యక్ష ఇంటరాక్షన్ ద్వారా వారి సందేహాలను నివత్తి చేశారు. అలాగే డిపాజిటర్ల హక్కులు, బ్యాంకింగ్ మోసాలు, డిజిటల్ దుర్వినియోగాలు, కె.వై.సి. మాడ్యూల్, పొదుపు ప్రాముఖ్యత, డార్మెంట్ ఖాతాల ప్రమాదాలు, మహిళల స్వయం సహాయక సంఘాలు, మైక్రోఫైనాన్స్, భీమా పథకాలు, అటల్ పెన్షన్ యోజన, విద్యార్థుల డిజిటల్ మోసాల ప్రమాదాలు, క్రెడిట్ స్కోర్, విద్యాసంస్థల పథకాలు, రైతులకు పంట రుణాలు, పీఎం కిసాన్, పంటల బీమా తదితర అంశాలపై విపులంగా వివరించారు. అలాగే ప్రభుత్వ పథకాలు, ఖాతాల నిర్వహణ, పొదుపు అలవాట్లు ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా తెలుసుకోవాలని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కళాజాత బందం విద్యార్థుల కోసం ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించింది. దీని ద్వారా డిపాజిటర్ల హక్కులు, బ్యాంకింగ్ అవగాహన, డిజిటల్ మోసాలపై ప్రజ్ఞను కలిగించే సందేశాత్మక అంశాలను వినోదాత్మకంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిడ్స్ రాష్ట్ర సమన్వయకర్త షేక్ హుస్సేన్, ఆర్టిడ్స్ ప్రతినిధి యర్రు రూప, అంజనశ్రీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి సచివాలయ ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): వార్డు సచివాలయ ఉద్యోగులు వలె గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న గ్రామ సచివాలయ ఉద్యోగులకు కూడా సొంత మండలంలో పని చేసుకునేందుకు బదిలీల్లో అవకాశం కల్పించాలని, ప్రభుత్వము దష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూడాలని వార్డు సచివాలయ ఉద్యోగుల కష్ణాజిల్లా నాయకులు జి. గోపిచంద్ ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులు మంత్రి కొల్లు రవీంద్ర ని కలసి వినతి పత్రం ఇచ్చారు.రేషనలైజేషన్ లో మిగిలి ఉద్యోగుల సమస్యలు, ప్రమోషన్ ఛానల్, నిర్దిష్టమైన జాబ్ చాట్, మెరిట్ ఆధారంగా బదిలీలు చేయుట, సర్వేల నుంచి విముక్తి వంటి ముఖ్య సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘు, ప్రేమ్, రవి, స్వామి, నవ్యేష్, అవినాష్ , సాయితేజ, రాజేష్, హర్ష రాజు, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి బలోపేతానికి కృషి : కైలే

ప్రజాశక్తి-పామర్రు: పార్టీ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పామర్రు మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పామర్రు టౌన్ నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చెయ్యాలని, కూటమి ప్రభుత్వ నిరంకుశత్వ ధోరణిని, మోసపూరిత వాగ్దానాలను నిత్యం ప్రజలలో ఎండగట్టాలని పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు దాసరి అశోక్ కుమార్ ,మండల వైస్ ఎంపీపీ ఆరే పల్లి శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ బాల వెంకటేశ్వర్ రెడ్డి, రైతు సంఘం నాయకులు శ్రీనాథ్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కోడూరు తహశీల్దార్‌గా వీరాంజనేయప్రసాద్

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు మండల తహసిల్దార్‌గా సిహెచ్.వీరాంజనేయ ప్రసాద్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. కోడూరు మండల తహసిల్దార్‌గా ఇప్పటివరకు బాధ్యతలు నిర్వహించిన శ్రీను నాయక్ గత కొద్ది రోజుల క్రితం బదిలీపై వెళ్లడంతో ఆనాటి నుంచి వివిధ సర్టిఫికెట్లకు, రెవెన్యూ సేవలకు మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో మరొక తహసిల్దార్ వచ్చేంత వరకు నాగాయలంక తహసిల్దార్ వీరాంజనేయులు ఇంచార్జ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేశారు.

సార్వా సాగుపై అవగాహన

ప్రజాశక్తి-బంటుమిల్లి: మాణిమేశ్వరం గ్రామంలో బుధవారం రైతు సేవ కేంద్రం వద్ద పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త డాక్టర్ బి. నవీన్ మాట్లాడుతూ మండల రైతులకు సార్వా సాగుకు వరి అనుకూల రకాలను సూచించారు. వెద వరి సాగులో కలుపు యాజమాన్యం, వరి నారుమడిలో కలుపు, చీడపీడల గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో విఎఎ సాయికుమార్, మణిమేశ్వరం పాల్గొన్నారు.

కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గుడివాడ: స్థానిక 15వ వార్డు బాపూజీ నగర్‌కు చెందిన కిలపర్తి దినేష్‌బాబు ఇటీవల బైక్‌పై వెళుతూ ప్రమాదవశాత్తు మరణించాడు. ఆ కార్మికుని కుటుంబానికి ది గుడివాడ ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బుధవారం రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు టి.లక్ష్మణరావు, అధ్యక్షులు అబ్దుల్ హమీద్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దుస్, నాయకులు షేక్ మొహిద్దిన్‌భాషా, కల్వకుంట నాగరాజు, ఎండి రషీద్ బేగ్, మదిరి శ్యాంకుమార్‌రెడ్డి, నాగరాజు, అన్నమనేడి వెంకటరమణ, బొంతు సోమేశ్వరరావులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ నియోజకవర్గ గ్రంథాలయాల అభివద్ధికి తమ వంతు సహకారాన్ని అందించాలని రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావును కళింగ కార్పొరేట్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు కలసి వినతి పత్రాన్ని అందజేసినట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరులోని రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరావును మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించడం జరిగిందన్నారు. గుడివాడ నియోజకవర్గ గ్రంథాలయాల అభివద్ధికి తమ వంతు సహకారాన్ని అందించాలని కోరినట్లు తన ప్రకటనలో తెలిపారు.

1న ఏజెంట్ల ఎంపికకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: భారత ప్రభుత్వ తపాలా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించుచున్న తపాలా జీవిత బీమా పాలసీలను సేకరించుటకు ఏజెంట్ల ఎంపిక కోసం వచ్చే నెల ఒకటిన ఉదయం 11 గంటలకు మచిలీపట్నం పోస్టల్ సూపరింటెండెంట్ వారి కార్యాలయములో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మచిలీపట్నం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ బి శ్రీనివాసరావు వక ప్రకటనలో తెలిపారు.ఎంపిక కాబడిన ఏజంట్లకు వారు సేకరించిన పాలసీలపైన ఆకర్షణీయమైన కమీషను చెల్లించబడును.అభ్యర్థులు కనీసం 10వ తరగతి పాస్ అయ్యి, 18 సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. స్థానికంగా పరిచయాలు ఉండి ఇన్స్యూరెన్స్ గురించి తెలిసి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు.

మంచినీటి చెరువు సర్వే

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: పంచాయతీ ఆస్తుల పరిరక్షణే ప్రధాన ధ్యేయమని ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్ అన్నారు. డాక్టర్ బండారుతో పాటు గ్రామస్తుల అభ్యర్థన మేరకు బుధవారం సింగలూరులోని గ్రామ పంచాయితీకి చెందిన 5.88 ఎకరాల మంచినీటి చెరువు సర్వేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయరు పర్వీన్ సుల్తానా, గ్రామ కార్యదర్శి చాపరాల రాజేష్, వీఆర్వో సనకా భాస్కరరావు, గ్రామ సర్వేయరు రవళి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమర్జెన్సీని తలపిస్తున్న మోడీ పాలన : సిపిఎం

ప్రజాశక్తి-గుడివాడ: కేంద్రంలో బిజెపి పరిపాలన ఎమర్జెన్సీని గుర్తు చేసేదిగా ఉందని సిపిఎం గుడివాడ పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి అన్నారు. దేశంలో ఎమర్జెన్సీ పాలన విధించి యాభై సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ మోడీ పదకొండేళ్ల పాలనలో ప్రజలపై భారాలు విధిస్తూ ప్రశ్నించిన వారిని అణచివేతకు పాల్పడుతుందన్నారు. పార్టీ సీనియర్ నాయకులు నీలం మురళీకష్ణారెడ్డి మాట్లాడుతూ బిజెపి నయా ఫాసిస్టు విధానాలపై లౌకిక ప్రజాతంత్ర వాదులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి రజిని, ఆర్ కొండ, శివ నాగమల్లేశ్వరరావు, లంక సురేంద్ర, లక్ష్మణ, యెషయ్య, ప్రసాద్, శ్రీను, రంగమ్మ, నారాయణ, ఎలీషా రావు, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నీలం మురళీకృష్ణారెడ్డి

విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉయ్యూరు: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకుని ఉన్నత పౌరులుగా ఎదగాలని ఎంపీడీవో శేషగిరిరావు అన్నారు. సర్వేపల్లి రాధాకష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీలో భాగంగా బుధవారం ఉయ్యూరు జిల్లాప రిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, బూట్లు అందజేశారు. ఈస ందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.వి. నాగేశ్వరరావు మాట్లాడుతూ అంద రూ ఒకేరకమైన దుస్తులు ధరించుట వలన విద్యార్థుల్లో సమానత్వం, సోదరభావం, ఆత్మస్థైర్యం పెంపొందుతాయన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు బాలస్వామి, లాల్, పెరుమాళ్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్‌టి సెల్ అధ్యక్షునిగా బాలాజీ

ప్రజాశక్తి-ఉయ్యూరు: కృష్ణాజిల్లా ఎస్టి సెల్ అధ్యక్షునిగా మాలవత్తు బాలాజీ నాయక్ నియమితులైనట్లు రాష్ట్ర ఎస్టి సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ బాణావత్ భుజంగ నాయక్ ప్రకటించారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఉయ్యూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా పని చేశారని తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీనాయక్‌కు రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు రేమల్లె నవ భరత్, కృష్ణాజిల్లా అధ్యక్షులు గొల్లు కృష్ణ , ఏఐసీసీ మెంబర్ తనికుల మురళి, జనరల్ సెక్రెటరీ మోహన్‌రావు అభినందనలు తెలిపారు.

శ్రీజ్యోతి పాలిటెక్నిక్ విద్యార్థులకు స్టేట్ ర్యాంకులు

ప్రజాశక్తి-ఉయ్యూరు

ఏప్రిల్లో నిర్వహించిన ప్రథమ, ద్వితీయ సంవత్సరం నాల్గో సెమిస్టర్ పరీక్షల్లో శ్రీ జ్యోతిపాలిటెక్నిక్ కళశాల అన్ని విభా గాల ఇంజనీరింగ్ విద్యార్థులు విశేష ప్రతిభ కనపరచి ఉత్తమ ఫలితాలు సాధించారు. ప్రథమ సంవత్సరం ఆర్టిఫీషియల్ అండ్ మెషిన్ లెర్నింగ్ బ్రాంచ్లో పి.హర్షిత 99 శాతం, ఎం.భవ్యశ్రీ 98శాతం, కె. ఆనందరెడి, కె. వాసవి 97 శాతం మార్కులతో స్టేట్ ర్యాం కులు సాధించారు. వీరితో పాటు ఇతర విభాగాల విద్యార్థులు కూడా మంచి ర్యాం కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో కంప్యూటర్ ఇంజనీరింగ్లో షేక్ జుహీ సానియా 99.5 శాతం, జె.మాధురి 98.6శాతం, జి. తేజస్వినీ 98శాతం మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. ఇతర విభాగాల విద్యార్థులు కూడా మంచి ర్యాంకులు సాధించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ జె.శివకుమార్ తెలిపారు. రాష్ట్ర స్థాయి లో ప్రతిభ కనపరచి ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ శివకుమార్ అభినందించారు.

రవి పెయింట్స్‌లో సినీ నటి అనన్య సందడి

ప్రజాశక్తి-గుడివాడ : ఏషియన్ పెయింట్స్ ప్రమోషన్‌లో భాగంగా బుధవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియం కాంప్లెక్స్‌లోని రవి పెయింట్స్‌ను ప్రముఖ సినీ హీరోయిన్ అనన్య సందర్శించారు. ఈ సందర్భంగా హీరోయిన్ అనన్యకు రవి పెయింట్స్ ప్రొప్రైటర్స్ కొల్లిపర సందీప్, మణిదీప్‌లు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హీరోయిన్ అనన్య మాట్లాడుతూ కష్ణా జిల్లా వ్యాప్తంగా ఏషియన్ పెయింట్స్ ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేయడంలో రవి పెయింట్స్ యాజమాన్యం చేస్తున్న కషి అభినందనీయమన్నారు. జిల్లా వ్యాప్తంగా రెండవ స్థానంలో నిలిచిన రవి పెయింట్స్ మరింత అభివద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, వైశ్య ప్రముఖులు కొల్లిపర సాయి, జవ్వాజి గంగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

సత్ఫలితాల సాధనకు కృషి

సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఉపాధ్యాయ వత్తి మీద మక్కువ పెంచుకుని, విద్యార్థుల సత్ఫలితాల సాధనకు ఉపాధ్యాయులంతా అంకితభావంతో పని చేయాలని సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు అన్నారు. విజయవాడలోని ఆంధ్రాలయోలా కాలేజీ ఎస్ – జే ఎక్స్ లెన్స్ సెంటర్లో జరుగుతున్న 'విద్యాశక్తి' శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు ముఖ్యఅతిథిగా పాల్గొని శిక్షణ పొందిన ఉపాధ్యాయల నుండి 'విద్యాశక్తి' ప్రయోజనాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ సొసైటీ, ఏపీ మోడల్ స్కూళ్లకు చెందిన ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సైన్స్, మ్యాథ్స్, ఆంగ్ల సబ్జెక్టుల్లో వినూత్న కూడిన ఆసక్తికర బోధన చేస్తే విద్యార్థులు ఎలాంటి కష్టమైన సబ్జెక్ట అయినా ఆకర్షితులవుతారని అన్నారు. తరగతి గదిలో బోధన శతశాతం న్యాయం చేయగలిగితే విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా తీర్చిదిద్దవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు డా. కె.వి.శ్రీనివాసులు రెడ్డ, కేజీబీవీ సెక్రటరీ శ్రీ డి.దేవానందరెడ్డి , ఏపీ మోడల్ స్కూల్స్ డైరెక్టర్ తాహేరా సుల్తానా పాల్గొన్నారు.

వ్యాపారులకు ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ సర్టిఫికెట్ తప్పనిసరి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ప్రతి ఒక్క ఆహార వ్యాపారి ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ సర్టిఫికెట్‌ను పొంది ఉండాలని ఫుడ్ సేఫ్టీ ట్రైనర్ యశోదదేవి తెలిపారు. పట్టణంలోని లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్‌లో బుధవారం జాతీయ ఆహార భద్రత సంస్థ ఆమోదించిన ఎఫ్ఎస్ఎస్ ఏఐ యాక్ట్ 2006, 2017 అక్టోబర్ 6 ఇన్టర్న్ ఆఫ్ సెక్షన్ 16(3), 2011 లైసెనింగ్, రిజిస్ట్రేషన్ ఫుడ్ బిజినెస్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ షెడ్యూల్ 4 ప్రకారంగా వ్యాపారులకు ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ట్రైనర్ శిక్షణ ఇస్తూ ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్, సర్టిఫికెట్ ప్రతి వ్యాపారస్తుడు వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార భద్రత, నాణ్యత, పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని, పరిశుభ్రమైన ఆహారాన్ని తయారుచేసి ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. ఆహారంలో చోటుచేసుకునే కల్తీని గుర్తించాలని, నిషేధించిన ఫుడ్ కలర్లను వాడకూడదని వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కెవిజివిఎం సౌత్ ఇండియా ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ ఇంచార్జులు టి.సింధు, మోహన్ బాబు, జిల్లా టీం హెడ్‌లు వెంకట్ మేడి, భూక్యా చంద్రశేఖర్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్, పి.కళ్యాణి, ఎ.కళ్యాణి, కె భగవాన్, యు.సంధ్య, కె విజయలక్ష్మి, వివిధ రకాల ఆహార పదార్థాల తయారీ వ్యాపారులు, హోటల్స్ రెస్టారెంట్స్, బిర్యానీ పాయింట్స్, కర్రీ పాంట్స్ టీ షాప్ వారు మొదలగు ఫుడ్ వ్యాపారులు పాల్గొన్నారు.

కొండపల్లిలో త్వరలో ఇంటింటికీ కుళాయి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : అమృత్ సర్ 2.0 అర్బన్ డెవలప్మెంట్ స్కీమ్‌లో భాగంగా ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న కొండపల్లి పురపాలక సంఘ ప్రజల ఇంటింటి కుళాయి కల త్వరలోనే తీరనున్నట్లు కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్లు చుట్టుకుదురు శ్రీనివాసరావు, కరిమికొండ శ్రీలక్ష్మి తెలిపారు. బుధవారం కొండపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చాలా కాలంగా కొండపల్లి మున్సిపాలిటీ ప్రజల మంచినీటి కష్టాలు తీర్చే ఇంటింటికి కుళాయి పథకం అమలు వేగవంతం అవుతుందని తెలిపారు. కొండపల్లి మున్సిపాలిటీ నూతన బోర్డు ఏర్పాటుతో ప్రజల నీటి కష్టాల కు చెక్ పెట్టేలా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకం జల అమత పథకం ద్వారా రెండు రోజుల్లో ప్రారంభం కానున్నట్లు తెలిపారు. జూన్ 26 నుండి పనులకు సంబంధించి టెండర్లు పిలవడం జరుగుతుందని, జులై 25 బిడ్ ఉంటుందని తెలిపారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో, కష్ణానది ఒడ్డున నాలుగు లక్షల 70 వేల లీటర్ల కెపాసిటీ మంచినీటి ట్యాంకులు ఐదు నిర్మించినట్లు తెలిపారు. 57 కిలోమీటర్లు ఎస్ డి పైప్ లైన్ సుమారు 12,200 కనెక్షన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పట్టణాభివద్ధిలో భాగంగా 57. 12 కోట్లు నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. కౌన్సిలర్లు, మార్కెటింగ్ యార్డ్ డైరెక్టర్ పాల్గొన్నారు.

30 నుంచి ఉచిత సర్టిఫికెట్ కోర్సులు

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థుల కోసం ఉచిత సర్టిఫికెట్ కోర్సులు నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫౌండేషన్ ఆఫ్ కంప్యూటర్స్ ఫండమెంటల్ సాఫ్ కామర్స్ కోర్సులను ఈ నెల 30 నుండి ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల 30 నిమిషాల వరకు బోధిస్తున్నట్లు తెలిపారు. ఫౌండేషన్ ఆఫ్ కంప్యూటర్స్‌లో కంప్యూటర్లపై పనిచేస్తూ మౌలిక ప్రోగ్రామింగ్ నేర్పనున్నట్లు తెలిపారు. ఈ కోర్సుకు కంప్యూటర్ డిపార్ట్‌మెంట్ హెచ్ఒడి డాక్టర్ ఎన్.వెంకటాద్రి కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తారన్నారు. ఫండమెంటల్ సాఫ్ కామర్స్ కోర్సులో కామర్స్ ట్రేడింగ్ అకౌంటెన్సీ ఆడిటింగ్ వంటి విషయాలు గురించి శిక్షణ ఇస్తారని ఎం.శ్రీనివాసరావు ఈ కోర్సుకు కోఆర్డినేటర్‌గా ఉంటారని తెలిపారు. ఈ కోర్సులు విద్యార్థులందరికీ ఎంతో ఉపయోగకరమని కోర్సు పూర్తి చేసిన అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తామని విద్యార్థులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ప్రెస్‌క్లబ్ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూపులు

ప్రజాశక్తి - వీరులపాడు : అర్హత ఉన్నా కొంతమంది లబ్ధిదారులకు పింఛన్లు అందని పరిస్థితి ఉంది. కొత్తగా పెన్షన్లు ఎప్పుడు ఇస్తారా అని లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు. అర్హులందరికీ పింఛను అని చెప్పిన ప్రభుత్వం ఇంకా పింఛన్లు మంజూరు చేయలేదని కొందరు వికలాంగులు, వృద్ధులు, వితంతువులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వీరులపాడు మండలం మండలంలో 8,596 పెన్షన్‌దారులున్నారు, పెన్షన్ అందుకుంటున్న ఎంతోమంది వృద్ధులు ఈ కాలంలో మృతిచెందారు. వికలాంగులు అనారోగ్యంతో పెన్షన్ పొందుతున్న వారికి మళ్ళీ పరీక్షలు నిర్వహించి పెన్షన్ అర్హులుగా నిర్ణయించారు. కొత్త పెన్షన్లు మంజూరు గురించి మాత్రం నోరు మెదపడం లేదు. గత వైసిపి ప్రభుత్వం అధికారులు ఉండగానే చాలామందికి 60 ఏళ్లు నిండిన వారు, భర్తను కోల్పోయిన వారు వితంతువులు, అనారోగ్యం పాలైన వారు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏడాదిగా పెన్షన్ల కోసం సచివాలయాలు, రాజకీయ నాయకుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. ప్రభుత్వ ఇంకా సైట్ ప్రారంభించలేదని సచివాలయం సిబ్బంది చెప్తున్నారు.

భర్త మృతిచెంది ఏడాదైనా పెన్షన్ లేదు : శాంతల లక్ష్మి

జుజ్జూరు గ్రామానికి చెందిన శాంతల లక్ష్మీ భర్త మృతిచెంది సంవత్సరం కాలం పూర్తయినప్పటికీ పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించే పరిస్థితి కూడా లేదని వాపోతోంది.

యూకేలో విదేశీ విద్యావకాశాలకు సహకారం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విదేశాల్లో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలు పొందేందుకు నాణ్యమైన శిక్షణతో పాటు అత్యధిక వేతన శ్రేణి అందించేందుకు తమ సంస్థ కట్టుబడి ఉందని శాండ్ స్పేస్ టెక్నాలజీస్, అకడమిక్ ఓవర్‌సీస్ ప్రైవేట్ లిమిటెడ్ సిఇఒ అండ్ చైర్మన్ అన్నె సుధీర్ అన్నారు. పటమటలోని ఎన్‌టీఆర్ సర్కిల్‌లో ఉన్న సంస్థ కార్యాలయాన్ని బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గ్యారత్ ఓవెన్, ఆయన సలహాదారు నళిని రఘురాం బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్యారత్ ఓవెన్ మాట్లాడుతూ, తాను సందర్శించిన ఎన్నో సంస్థలలో ఈ సంస్థ అందిస్తున్న సేవలు నాణ్యంగా ఉన్నాయని అభినందించారు. ప్రధానంగా యూకేలో విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం తమ సహాయసహకారాలు కూడా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా విదేశీ ఉన్నత విద్య, ఐటీలో జరుగుతున్న అభివృద్ధి, పరిశోధనలపై సంస్థ యాజమాన్యంతో చర్చించారు. కార్యక్రమంలో శాండ్ స్పేస్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ అన్నె లక్ష్మీ తులసీ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉమ్మడి కృష్ణాజిల్లా ఫెన్సింగ్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి - వీరులపాడు : ఉమ్మడి కృష్ణాజిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ 26న జట్లను ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మండలం పొన్నవరంలోని ఏకత్వ పబ్లిక్ స్కూల్‌లోని ఇండోర్ హాల్‌లో చైల్డ్ (అండర్ 10), మినీ (అండర్ 12) బాల బాలికల జిల్లా జట్ల ఎంపికలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఫెన్సింగ్ సంఘ కార్యదర్శి నాగం సతీష్ బాబు తెలిపారు. చైల్డ్ (అండర్ 10) కేటగిరీకి చెందిన బాల బాలికలు జనవరి 01వ తేదీ 2016 గానీ తరువాత జన్మించిన వారు అర్హులని అన్నారు. మినీ (అండర్ 12) కేటగిరీకి చెందిన బాల బాలికలు జనవరి 1వ తేది 2014 గానీ తరువాత జన్మించిన వారు అర్హులని అన్నారు. ఈ ఎంపికలకు ఉమ్మడి కృష్ణా జిల్లాలోని ఆసక్తిగల బాలబాలికలు ఫెన్సింగ్ అసోసియేషన్ వారి గుర్తింపు కార్డు, ఆధార్ జిరాక్స్, జననం ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని కోరారు. ఎంపికైన క్రీడాకారులు జూన్ 29న ఉదయం నుండి విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో గల డిఎస్ఎ ఇండోర్ హాల్‌లో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. పూర్తి వివరాలకు ఉమ్మడి కృష్ణాజిల్లా ఫెన్సింగ్ సంఘం ప్రధాన కార్యదర్శి నాగం సతీష్ బాబును ఈ నెంబర్ 95535 28888ని సంప్రదించాలని కోరారు.

గోల్డ్ మెడల్స్ అందుకున్న లక్ష్మీ ప్రసన్నకు అభినందనలు

ప్రజాశక్తి - మైలవరం : కష్ణ యూనివర్సిటీ ఎంఎస్సీ కెమిస్ట్రీ విభాగంలో మైలవరం మండలం పుల్లూరు పంచాయతీ కొత్తగూడెం గ్రామానికి చెందిన దేశ బోయిన సాయి లక్ష్మీ ప్రసన్న ఎమ్మెస్సీ కెమిస్ట్రీ విభాగంలో రెండు గోల్డ్ మెడల్స్‌ను అందుకుంది. బుధవారం బందరులో నిర్వహించిన కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఏపీ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ఈ మెడల్స్‌ను అందుకుంది. లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ పీహెచ్డీ చేసి సైంటిస్ట్ అవ్వాలనేదే తన కోరికని. సైంటిస్ట్ గా దేశానికి ఎంతో పేరు తీసుకురావాలని పేర్కొంది.

సోనీ నుంచి ఆల్ఫా 12 ఫుల్-ఫ్రేమ్ కెమెరా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సోనీ తమ రెండో తరం ఆల్ఫా 12ని విడుదల చేసినట్లు సోనీ షోరూం ఇన్చార్జి బి.రామనాథం తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని సోనీ షోరూంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. సోనీ తాజా ఏఐ ప్రాసెసింగ్ యూనిట్‌తో శక్తివంతమైన కొత్త ఫ్లాగ్‌షిప్ పూర్తి-ఫ్రేమ్ మిర్రర్‌లెస్ ఇంటర్‌ఛేంజ్ లెన్స్ కెమెరా అన్నారు. ఈ కెమెరా సుమారుగా ప్రభావవంతమైన 50.1 ఎంపి (మెగాపిక్సెల్), రిజల్యూషన్ సెన్సార్, ఏఎఫ్, ఏఈ ట్రాకింగ్‌తో 30 ఎఫ్పిఎస్ వరకు బ్లాక్అవుట్-ఫ్రీ నిరంతర షూటింగ్, యాంటీ-డిస్టోర్షన్ షట్టర్, మిడ్-టు-హై వంటి సౌకర్యాలున్నాయని అన్నారు .సెన్సిటివిటీల వద్ద మెరుగైన ఇమేజ్ క్లారిటీని కలిగి ఉందని తెలిపారు. ఒక సెకను వరకు ప్రీ-క్యాప్చర్, మెరుగైన, ఆకర్షణీయమైన డిజైన్ ఉన్నాయన్నారు. ఈ కెమెరా వివిధ ప్రొఫెషనల్ దృశ్యాలలో ఉపయోగించటానికి అనువుగా సుమారు 743 గ్రాముల బరువును కలిగి ఉంటుందన్నారు.

బహుమతులందుకున్న విజేతలకు ఎంఎల్‌ఎ కొలికపూడి శ్రీనివాస్

క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ధార పూర్ణయ్య టౌన్‌షిప్‌లో రెండు వారాల నుండి నిర్వహించిన అంతరాష్ట్ర అండర్ -19 క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. మధిర రోడ్డు యూత్ ఎంసివై ఆధ్వర్యంలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో 40 జట్లు పాల్గొన్నాయి. ఖమ్మం జిల్లా మధిర మండలం, సిరిపురం గ్రామ జట్టు మొదటి బహుమతి రూ.25వేలు తిరువూరు మధిర రోడ్డు జట్టు ద్వితీయ బహుమతి 20 వేలు, పెనుబల్లి మండలం బంజరు జట్టు మూడో బహుమతి రూ.15వేలు చొప్పున ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అందజేశారు. మ్యాన్ ఆఫ్ ద సిరీస్ మరకాల వివేక్ రూ.5వేలు నగదు ప్రోత్సాహక బహుమతి అందుకున్నారు.

మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని వినతి

విజయవాడ : తమ సమస్యలు పరిష్కరించాలని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ డేటా ఎంట్రీ ఆపరేటర్లు విజయవాడ ఎంపి కేశినేని శినాథ్‌ను కలిసి బుధవారం కలిసి కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 123 స్థానిక సంస్థల్లో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లకు మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అప్పటివరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అందించాలని, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని విన్నవించారు. ఎంపిని కలిసిన వారిలో డేటా ఎంట్రీ ఆపరేటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యేరువ జగదీష్ బాబు, రాజేంద్ర, లలిత, రమ్య, జ్యోతి, మాధవి, దీప, సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్థంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.